

2 లో

నరక ద్వారం...!

వాహనదారుల ప్రాణాలతో చెలగాటం...

మొక్కుబడి మరమ్మతులు..

కరీంనగర్ వేములవాడ రోడ్డుపై "మృత్యు గండం"..!



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: రాష్ట్రంలోని కీలకమైన కరీంనగర్ వేములవాడ ప్రధాన రహదారి ప్రస్తుతం "మృత్యు గండం"గా మారింది. కరీంనగర్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బావుపేట, ఆసిఫ్ నగర్ ప్రాంతాల్లో రహదారి పూర్తిగా గుంతలమయమై, వాహనదారుల పాలిట శాపంగా మారింది. నిత్యం ఓవర్ లోడ్ తో గ్రానైట్ లారీలు బండను రవాణా చేస్తుండటంతోనే రోడ్లు ధ్వంసం అవుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 13, జూన్ 2026 16 పేజీలు

సద్ది తెచ్చుకుని బడి బాటలో బండి సంజయ్

టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి

16లో

తెలంగాణలో హిట్లర్ పాలన అంతానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు..

రాష్ట్ర మాజీ మంత్రి హరీష్‌రావు





రైతుబంధు, రైతు భీమా అన్ని ఎగవేతలే..

అబద్దాల పునాదులు కూలిపోతున్నాయి..

2 లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి అబద్దాల పునాదులు నిర్మించుకుని.. ప్యాకేజీ పథకంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాడని, సంక్షేమాన్ని మరిచి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, హిట్లర్ పాలన అంతానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి రాజకీయ చాప్టర్ క్లోజ్ అవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు జోస్యం చెప్పారు.







రోడ్డు కాదు... నరక ద్వారం...!

వాహనదారుల ప్రాణాలతో చెలగాటం...

మొక్కుబడి మరమ్మతులు..

కరీంనగర్‌వేములవాడ రోడ్డుపై "మృత్యు గండం".!

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త: రాష్ట్రంలోని కీలకమైన కరీంనగర్ వేములవాడ ప్రధాన రహదారి ప్రస్తుతం ఖిమృత్యు గండంఖిగా మారింది. కరీంనగర్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బావుపేట, ఆసిఫ్ నగర్ ప్రాంతాల్లో రహదారి పూర్తిగా గుంతలమయమై, వాహనదారుల పాలిట శాపంగా మారింది.నిత్యం ఓవర్ లోడ్ తో గ్రానైట్ లారీలు బండను రవాణా చేస్తుండటంతోనే రోడ్లు ధ్వంసం అవుతున్నాయని ఆరోపణలు వినిఎ స్తున్నాయి.

నిత్యం ట్రాఫిక్ స్తంభన:

వర్షం కురిసినప్పుడు రోడ్డుపైకి నీరు వచ్చి చేరడం అంతేకాకుండా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతోనే ప్రధాన రహదారి పైకి బారీగా నీరు వచ్చి చేరుతుందనే ప్రజలు చర్చించుకుంటున్నారు.. ఈ మార్గంలో గ్రానైట్, మైనింగ్, ఇతర పరిశ్రమలకు చెందిన భారీ లారీలు అధిక బరువుతో రాకపోకలు సాగించడమే రోడ్డు ధ్వంసం కావడానికి ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. రోడ్డుపై ఏర్పడిన భారీ గతుకులతో వాహనాలు పక్కకు ఒరిగిపోయి, గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్డుపై ప్రయాణించే వారిలో, ముఖ్యంగా వృద్ధులు, మహిళలకు తీవ్రమైన వెన్ను ముక సమస్యలు తలెత్తుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి గుంతల్లో పడి గాయాలపాలవ్వడం ఇక్కడ సర్వ సాధారణమై పోయింది. కార్లు, ఇతర వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోవడంతో గంటల తరబడి ట్రాపిక్ జామ్ అవుతుందని స్థానికులు చెబుతున్నారు..

నిర్లక్ష్యంపై ప్రజాగ్రహం:

నిత్యం వందలాది మంది అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగించే మార్గం ఇది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం వేములవాడకు వెళ్లేదారి. కేవలం వీఐపీలు వెళ్లేటప్పుడు మాత్రమే నామ మాత్రపు మరమ్మతులు చేయడం, ఆ తర్వాత రోడ్డును గాలికి వదిలేయడంపై



వాహనదారులు మండిపడుతున్నారు.ప్రభుత్వం,అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మరమ్మతుల కోసం గతంలో కలెక్టర్ నిధులు కేటాయించినా, అవి ఎటు వెళ్తున్నాయో తెలియని పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

శాశ్వత పరిష్కారం ఎప్పుడు..?

"ఇది ప్రధాన రహదారా లేక బురద కుంటా" అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక గుంతలు పూడ్చడం కాకుండా, తక్షణమే రోడ్డును పునరుద్ధరించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం, ఆర్‌అండ్ బి అధికారులు, జిల్లా యంత్రాంగం ఇకనైనా స్పందిస్తుందా లేక అలాగే వదిలేస్తారా అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న....

రోడ్డు బాగుచేయండి: సంతోష్ (స్థానికుడు)...

గతంలో రోడ్డు శాశ్వత మరమ్మతుల కోసం నిధులు కేటాయించారు. అవి ఎటు వెళ్లాయో అధికారులే సమాధానం చెప్పాలి.చాలా ఇబ్బందులు ఎదుర్కొం టున్నాము.. వర్షం కురిసినప్పుడు,డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్య స్తంగా ఉండటంతోనే నీళ్లు రోడ్డుపైకి వచ్చి చేరుతున్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలి..

నామినేటెడ్ పదవుల కోసం

ఆశావాహుల ఆరాటం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చలు ఊపందుకోవడంతో ఇల్లంతకుంట,గాలిపల్లి ప్యాక్స్ చైర్మన్ పదవుల కోసం ఆశావాహులు తీవ్రంగా ప్రయత్నాలు ప్రారంభిస్తున్నట్లు సమాచారం. అయితే ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ పదవి కోసం ఓ మాజీ ఎంపిపి పేరును అధిష్టానం ఖరారు చేసినట్లు మండలములో చర్చ జరుగుతుంది. అయితే మొదటి నుండి పార్టీకి సేవలందించిన వారిని పక్కకు పెట్టి కొత్త వారికి అవకాశం కల్పిస్తే రాబోయే రోజుల్లో పార్టీ గడ్డు పరిస్థితి ఎదుర్కోక తప్పదని పలువురు నాయకుల అభిప్రాయం.అంతే కాకుండా గాలిపెల్లి ప్యాక్స్ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవడానికి గతములో పార్టీకి సేవలు చేసిన నాయకుల పేర్లు వినబడ్డా,అధిష్టానం కొత్త వారికి అవకాశం కల్పిస్తుందనే అనుమానాలు కార్యకర్తల్లో జోరుగా ప్రచారం కొనసాగు తుంది. కష్ట కాలములో జెండా మోసిన కార్యకర్తలకు కాకుండా కొత్తగా పార్టీలో చేరిన వారికి అవకాశం కల్పిస్తే పార్టీ ఇమేజ్ డ్యామేజ్ అయ్యే అవకాశాలు మెండుగా కనబడు తున్నాయి.తన పార్టీకి సేవలందించిన నాయకులు, కార్యకర్తలు తమకు అవకాశం కల్పించాలని ఉన్నత నాయకత్వాన్ని కోరుతున్నారు.ప్యాక్స్ చైర్మన్ పదవులు ప్రతిష్ఠాత్మకంగా భావించబడుతుండటంతో పలువురు నాయకులు పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది.దీంతో స్థానిక రాజకీయ వర్గాల్లో చైర్మన్ పదవుల కేటాయింపుపై ఆసక్తికర చర్చ సాగుతోంది.పార్టీ అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పిస్తుందోనని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు.



తెలంగాణలో హిట్లర్ పాలన అంతానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు..

రాష్ట్ర మాజీ మంత్రి హరీష్‌రావు

రైతుబంధు, రైతు భీమా అన్ని ఎగవేతలే..

అబద్దాల పునాదులు కూలిపోతున్నాయి..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సాధారణ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి అబద్దాల పునాదులు నిర్మించుకుని.. ప్యాకేజీ పథకంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాడని, సంక్షేమాన్ని మరిచి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, హిట్లర్ పాలన అంతానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి రాజకీయ చాప్టర్ క్లోజ్ అవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు జోస్యం చెప్పారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల, నాయకుల సభ్యత్వ నమోదు కార్యాక్రమానికి హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర మాజీ మంత్రి టి జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు, నియోజకవర్గ ఇంచార్జి రాకేష్‌కుమార్‌లు హాజరుకాగా, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అశేశంగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ నేతలు, శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అనాడు వ్యతిరేకించిన రాబందువులు, నేడు అధికారం ముసుగులో దోచుకుంటున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులపైన, కార్యకర్తలపైన ఎన్ని కేసులు పెట్టిన ఎవరు భయపడవద్దని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో నాయకులు, కార్యకర్తలు చేసిన త్యాగాలను మరిచిపోలేదని ఆయన గుర్తుచేసారు. బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ నాయకత్వంలో సాధించిన తెలంగాణ త్యాగాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని, కేసిఆర్ ముఖ్యమంత్రిగా పదేళ్ల పాలనలో ఆయన చేసిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూటకోమాట, గడియకోమాట మాట్లాడుతూ, రాష్ట్ర రైతాంగాన్ని రెండేన్నరేళ్ల కాలంలో బ్రష్టుపట్టించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంత వరకు రేండనరేళ్లలో ఒకసారి రైతుబంధు ఎగవేసి, మిగతా మూడు సార్లు కేవలం ఒక ఎకరం, రెండు ఎకరాలు ఉన్న వారికి అందులో కొందరికి మాత్రమే ఇంత వరకు 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే.. కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 11సార్లు రైతుబంధు సకాలంలో సన్న, చిన్నకారు రైతాంగానికి 74వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసిన ఘనత భారతదేశ చరిత్రలో ఒక కేసిఆర్‌కే దక్కుతుందని హరీష్‌రావు అన్నారు. కేసిఆర్ పాలనలో పెద్ద నోట్ల రద్దు వచ్చిన, కరోనా వ్యాధితో లాక్‌డౌన్ వచ్చిన రైతాంగానికి రైతు భరోసా, రైతు భీమా పథకాలను ఎక్కడ అపలేదన్నారు. రాష్ట్రంలో రైతుభీమా పథకం ఐదు మాసాలుగా రాష్ట్ర



ప్రభుత్వం జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి)కి డబ్బులు కట్టకపోవడంతో రైతు భీమా పథకం ఆగిపోయిందని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేసారు. కొద్ది రోజుల క్రితం సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 45రోజుల్లో 20వేల కోట్ల రూపాయలు రైతుబంధు కింద రైతుల ఖాతాల్లో వేస్తానని వెల్లడించి, నేటికి 65రోజులు గడిచిన రైతులకు నయాపైస పడ్డ పాపాన పోలేదని హరీష్‌రావు ఎద్దెవ చేసారు.
ముఖ్యమంత్రికి పర్సంటేజీలు వచ్చే పథకాలు మాత్రం చెప్పపెట్టకుండా అమలు చేసుకుంటున్నాడని, ఫుట్‌బాల్ ఆటకోసం 100కోట్లు, అందాల పోటీ కోసం మరో 100కోట్లు, జూబ్లిహిల్స్‌లో సిఎం నూతన కార్యాలయానికి 100కోట్లు ప్రజల సొమ్మును మంచినీళ్లలా తన సొంతానికి ఖర్చు చేసుకుంటున్నాడని, రేపో, మాపో ఎయిర్ బస్ (కొత్త హెలికాప్టర్) కోసం మరో ప్రయత్నం చేస్తున్నాడని బిఆర్ఎస్ నేత హరీష్‌రావు తీవ్రంగా ఆరోపించారు. రాష్ట్రంలో రైతాంగం వరి ధాన్యం, మక్కజొన్నలు అమ్ముకుందామంటే 5-10 కిలోల వరకు తరుగు పేరుతో, గన్ని సంచి మ్యాచ్చరైజ్ పేరుతో రైతుల రక్తాన్ని పీల్చికొని తాగారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో హుజురాబాద్ గడ్డ బిఆర్ఎస్ పార్టీకి అడ్డా అని, కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ మంచి కొత్త పథకం చేపట్టిన హుజురాబాద్ నుండే ప్రారంభించారని, అందులో రైతుబంధు, దళితబంధు పథకాలు దేశానికి ఆదర్శం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని, రేపు రానున్నది ఆరు నూరైన, నూరు ఆరైన బిఆర్ఎస్ పార్టీ రెండేళ్లలో అధికారం చేపట్టబోతున్నదని హరీష్‌రావు జోస్యం చెప్పారు.

రేవంత్.. ఎమ్మెల్యేగా గెలవడు.. ముఖ్యమంత్రి అసలే కాడు..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కంటికి కనిపించని ఆరు గ్యారంటీలతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేమేంట్ సీట్‌తో వచ్చినవాడని, రేపు రానున్న ఎన్నికల్లో నిన్న గాక మొన్న ఢిల్లీ, పశ్చిమ్‌బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అక్కడ కేజ్రీవాల్ ఎమ్మెల్యేగా ఓటమిచెందాడని, పశ్చిమ్‌బెంగాల్‌లో మమత బెనర్జీ, తమిళనాడులో స్టాలిన్ ఎమ్మెల్యేలుగా ఓడిపోయి, ముఖ్యమంత్రి పదవులకు దూరమైపోయారని, రేపు రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ఓటమి చెందడం ఖాయమని, ఇక జీవితంలో ముఖ్యమంత్రి కాడని మాజీ మంత్రి హరీష్‌రావు జోస్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడోస్థానంలోకి వెళ్లిపోతుందని, ప్రతిపక్ష హోదా కూడా దక్కదని హరీష్‌రావు అన్నారు. మహిళలకు గృహలక్ష్మి, నిరుద్యోగులకు భృతి, కేసిఆర్ కిట్, ఫీజ్ రియంబర్స్‌మెంట్, కొత్త పెన్షన్లు అన్నింటిని గాయబ్ చేసిన రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు గాయబ్ చేయడానికి ఎదురుచూస్తున్నారని హరీష్‌రావు తీవ్రంగా స్పందించారు. బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని ఎవరు అదైర్యపడవద్దని, రానున్న రోజులు మనయేనని ఆయన కార్యకర్తలకు భరోసా కల్పించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వెయ్యికోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, ప్రభుత్వం రాకపోవడంతో నిధులు ఆశించిన మేర రావడం లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వెయ్యికోట్లతో పాటు అదనంగా మరో 100కోట్లు హుజురాబాద్ నియోజకవర్గానికి తీసుకువస్తామని హరీష్‌రావు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు, నియోజకవర్గ ఇంచార్జి రాకేష్‌కుమార్‌లు ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్‌లు బండ శ్రీనివాస్, ఎర్రోళ్ల శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), రాష్ట్ర బిఆర్ఎస్‌వి నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్, కొండాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), సింగిల్ విండో వైస్ చైర్మన్ తిరుపతిరావు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, పోడేటి రామస్వామి, గందె రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు దొడ్డి మమత దుర్గాప్రసాద్, ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, ఇరుముల్ల రాణి సురేందర్ రెడ్డి, సరిగోమ్ముల పావని వెంకటేష్, తడక భారతి, సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి, తక్కల్లపల్లి సత్యనారయణరావు, బాల్సాని కుమారస్వామి గౌడ్, నాయినేని తిరుపతి రావు, ఇంద్రాసేనారెడ్డి, పంజాల సదానందం గౌడ్, మ్యాడద జహింద్ రెడ్డి, పోల్నేని సత్యనారయణరావు, పొనగంటి విజయలక్ష్మి, ఆకినపల్లి శీరిష, గాజుల భాస్కర్, కొలిపాక శ్రీనివాస్‌లతో పాటు సుమారు ఐదువేల మంది బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



దేశాన్ని ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చిన ప్రధాని మోదీ

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి

2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనే ధ్యేయమన్న బీజేపీ నేతలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ, సాంకేతిక విధానాలు దేశాన్ని అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపాయని బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, 12 ఏళ్ల మోదీ పాలనలో అంతర్జాతీయ స్థాయిలో భారత సంస్కృతి, సంప్రదాయాలకు సరికొత్త గుర్తింపు లభించిందన్నారు. స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత' విధానం వల్ల స్వదేశీ తయారీ పెరిగి ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరిందన్నారు. అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం కోట్లాది మంది కలలను నిజం చేసిందని, అంతరిక్షంలో చంద్రయాన్, గగన్‌యాన్ ప్రయోగాలు దేశ కీర్తిని పెంచాయని కొనియాడారు. మోలిక వసతుల కల్పనలో భాగంగా జాతీయ రహదారులు, వందేభారత్ రైళ్లు, మెట్రో వ్యవస్థల విస్తరణ వేగంగా జరుగుతోందన్నారు.



ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, పీఎం కిసాన్, ముద్ర లోన్లు, ఉచిత రేషన్ పథకాలతో పేద, రైతు, మహిళా వర్గాలకు కేంద్రం పెద్దపీట వేసిందన్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ), యూపీఐ విధానం ద్వారా దళారీ వ్యవస్థను రూపుమాపి, ప్రభుత్వ నిధులను అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత కేంద్రానిదేనన్నారు. "వికసిత భారత్2047" లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను బీజేపీ శ్రేణులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు శివంగారి సతీష్ కుమార్, అమరాగాని ప్రదీప్ కుమార్, దాడి సంతోష్, కందుల శ్రీనివాస్, బెజ్జంకి దిలీప్, రామగిరి అఖిల్, బుతాగడ్డ రాజ్‌కుమార్, రాజేందర్ రెడ్డి, పెంజర్ల ఐలయ్య, రగుల రాజ్‌కుమార్, యువమోర్చ ప్రతినిధులు పాల్గొన్నారు.

వేసవి క్రికెట్ శిబిరం ముగింపు

-చిన్నారులకు సర్టిఫికెట్ల ప్రదానం

గోదావరిఖని,ప్రభాతవార్త;

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ (కేడీసీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. శిబిరం ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి ఆర్‌జీ1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, జట్టుగా పని చేసే నైపుణ్యాలను అలవర్చుతాయని చెప్పారు. క్రికెట్ ద్వారా గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం పెరుగుతుందని పేర్కొన్నారు.శిబిరంలో నేర్చుకున్న అంశాలను నిరంతరం సాధన ద్వారా మెరుగుపరుచుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో విజయానికి



ఫిట్‌నెస్, అంకితభావం, పట్టుదల కీలకమని తెలిపారు.అనంతరం శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఆర్‌జీ1 సేవా సమితి అధ్యక్షురాలు అనిత, కేడీసీఏ ఉపాధ్యక్షుడు ఎన్. మురళీధర్ రావు పాల్గొన్నారు. నిర్వాహకులు డి. కిరణ్ కుమార్, శిక్షకులు సురేష్, శేఖర్, రవికుమార్, శ్రీనాథ్‌తో పాటు క్రీడాకారులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు హాజరయ్యారు.

వివాహిత ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామానికి చెందిన నేదురు పద్మ ఆత్మహత్యకు పడింది వివరాలకు వెళితే మృతురాలి భర్త నగేష్ భార్యను ఏమి పని చేయడం లేదని కుటుంబం ఎట్ల నడుస్తుందని మందలించడంతో మృగరాజు మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం రాత్రి విష గుళికలు మింగి తన కుమారుడగు నేదురు కుమారు కు చరవాణి ఒకసారి దిగు ద్వారా తెలియజేసింది మృతురాలి భర్త కుమారుడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రధమ చికిత్స చేయించి వైద్యులు మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లికి తరలించారు పెద్దపెల్లిలోని వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడి వైద్యులు ఆమెను చూసి చనిపోయినట్లు నిర్ధారించారు మృతురాలి కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల కేంద్రం నుండి గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి ట్రాక్టర్ ద్వారా ఇసుక తీసుకోవస్తుండగా శుక్రవారం సాయంత్రం పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుక ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని ఇందుకు సంబంధించి మామిడాల వంశీ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నామినేటెడ్ పదవుల కోసం ఆశావాహుల ఆరాటం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చలు ఊపందుకోవడంతో ఇల్లంతకుంట,గాలిపల్లి ప్యాక్స్ చైర్మన్ పదవుల కోసం ఆశావాహులు తీవ్రంగా ప్రయత్నాలు ప్రారంభిస్తున్నట్లు సమాచారం.అయితే ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ పదవి కోసం ఓ మాజీ ఎంపిపి పేరును అధిష్టానం ఖరారు చేసినట్లు మండలములో చర్చ జరుగుతుంది.అయితే మొదటి నుండి పార్టీకి సేవలందించిన వారిని పక్కకు పెట్టి కొత్త వారికి అవకాశం కల్పిస్తే రాబోయే రోజుల్లో పార్టీ గడ్డు పరిస్థితి ఎదుర్కోక తప్పదని పలువురు నాయకుల అభిప్రాయం.అంతే కాకుండా గాలిపెల్లి ప్యాక్స్ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవడానికి గతములో పార్టీకి సేవలు చేసిన నాయకుల పేర్లు వినబడ్డా,అధిష్టానం కొత్త వారికి అవకాశం కల్పిస్తుందనే అనుమానాలు కార్యకర్తల్లో జోరుగా ప్రచారం కొనసాగుతుంది.కష్ట కాలములో జెండా మోసిన కార్యకర్తలకు కాకుండా కొత్తగా పార్టీలో చేరిన వారికి అవకాశం కల్పిస్తే పార్టీ ఇమేజ్ డ్యామేజ్ అయ్యే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి.తన పార్టీకి సేవలందించిన నాయకులు,కార్యకర్తలు తమకు అవకాశం కల్పించాలని ఉన్నత నాయకత్వాన్ని కోరుతున్నారు.ప్యాక్స్ చైర్మన్ పదవులు ప్రతిష్టాత్మకంగా భావించబడుతుండటంతో పలువురు నాయకులు పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది.దీంతో స్థానిక రాజకీయ వర్గాల్లో చైర్మన్ పదవుల కేటాయింపుపై ఆసక్తికర చర్చ సాగుతోంది.పార్టీ అధిష్టానం ఎవరికి అవకాశం కల్పిస్తుందోనని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు.



నేరాలు-దారుణాలు

గర్రెపల్లిలో నాటుసారపై ఎక్సైజ్ ఉక్కుపాదం

10 లీటర్ల నాటుసార స్వాధీనం

400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

ఇద్దరు మహిళల అరెస్ట్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



గర్రెపల్లి గ్రామంలో అక్రమంగా నాటుసార విక్రయాలు సాగిస్తున్నారనే సమాచారంతో ఎక్సైజ్ శాఖ అధికారులు శుక్రవారం సంయుక్త దాడులు నిర్వహించి ఇద్దరు మహిళలను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 10 లీటర్ల నాటుసార, 20 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ బాబా ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలో తనిఖీలు చేపట్టారు. నాటుసార తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.అలాగే గుడుంబా తయారీ కోసం సిద్ధం చేసి నిల్వ ఉంచిన సుమారు 400 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అక్రమ మద్యం తయారీ, విక్రయం, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో సుల్తానాబాద్ ఎస్సై చిరంజీవి, కరీంనగర్ అర్బన్, తిమ్మాపూర్, రూరల్ ఎక్సైజ్ సిబ్బందితో పాటు సురేష్, ఆసిఫ్, అనిల్, శ్రీనివాస్, కోటేశ్వర్, చైతన్య, రవి, ప్రవంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

4 వాహనాలు,4 సెల్ ఫోన్లు స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుళ్ల గ్రామ పరిసర ప్రాంతాలలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన థోంటి మధు, బేజ్జంకి అభిలాష్, ఎర్ర అంజయ్య, థానిపర్తి రమేష్ రావు, తుమ్మ అంజనేయులు, ఎర్ర మధు, ముసుకు మురళీ కృష్ణ, కొలుపుల అరుణ్ అనే వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి రూ. 33,600 నగదు, ఒక కారు, మూడు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

వడదెబ్బతో కిందపడి తలకు తీవ్ర గాయం

-యువకుడి మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామానికి చెందిన ఊర రఘు (33) గురువారం నారాయణరావుపల్లె గ్రామానికి వెళ్లచుండగా మార్గమధ్యలో మొగ్దుంపూర్ వద్ద తన స్నేహితులు క్రికెట్ అడుచుండగా రఘు వారితో కలిసి క్రికెట్ ఆడినాడు. అనంతరం ఎండ దెబ్బ తగిలి మొగ్ధంపూర్ గ్రామానికి చేరుకున్నాడు. అక్కడ ఒక షాపు వద్ద కూల్‌డ్రింక్ తాగుతున్న సమయంలో అకస్మాత్తుగా వెనుకకు కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతని స్నేహితులు చికిత్స నిమిత్తం సమీపంలోని చల్మెడ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీ గదిలో భద్రపరిచారు.మృతుడి తండ్రి ఊర అంజయ్య ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

భీమారం మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ భక్తి గీతం చిత్రీకరణ

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో శుక్రవారం భక్తి వాతావరణం మధ్య రేణుక ఎల్లమ్మ జానపద భక్తి గీతం చిత్రీకరణ ఘనంగా నిర్వహించారు. ప్రముఖ జానపద నర్తకి జాను లిరి బృందం ఆధ్వర్యంలో, పీఎల్ఆర్ మ్యూజిక్ సంస్థ నిర్మాణంలో ఈ చిత్రీకరణ జరిగింది. రచయిత్రి సులోచన సాహిత్యాన్ని అందించగా, గాయని ప్రభ భక్తిరసభరితంగా ఆలపించిన ఈ గీతం చిత్రీకరణకు ఆలయ పరిసరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్మాత పి.ఎల్. రెడ్డి మాట్లాడుతూ ఇటీవల భీమారం



గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం, దాని చుట్టుపక్కల ఆధ్యాత్మిక వాతావరణం తనను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. దీంతో ఈ భక్తి గీతం చిత్రీకరణకు భీమారాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ చెక్కపెల్లి స్వాతిసంజీవ్, గ్రామ ప్రజలు, గౌడ సంఘ సభ్యులు అందించిన సహకారం మరపురానిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మరిపేట సర్పంచ్ కోటగిరి గంగారాజులింగగౌడ్, ఉపసర్పంచ్ పుప్పాల మానసారాం రెడ్డి, ఒడ్డాడ్ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్, ఉపసర్పంచ్ పరమేశ్వర్, వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌తో పాటు భీమారం పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన శ్రీవామన మహా పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞం

కోరుట్ల, ప్రభాతవార్త :



సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని వాసవీ కల్యాణ భవనంలో అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ పరంపరలో భాగంగా నిర్వహించిన 6వ కార్యక్రమం ఖిశ్రీ వామన మహా పురాణ ప్రవచన సప్తాహంఖి భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా శుక్రవారం ముగిసింది. సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ దంపతులు ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డాక్టర్ గరైపల్లి మహేశ్వరశర్మ గురువందనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రవచనంలో భాగంగా బ్రహ్మశ్రీ గరైపల్లి మహేశ్వరశర్మ శ్రీ వామన మహాపురాణం శివుడు, శ్రీమహావిష్ణువు, అమ్మవారు, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి తదితర దేవతల వైభవాన్ని, అనేక పవిత్ర తీర్థక్షేత్రాల విశిష్టతను, ముఖ్యంగా ప్రహ్లాద మహారాజు నిర్వహించిన తీర్థయాత్రల ఆధ్యాత్మిక సందేశాన్ని అత్యంత సుందరంగా వివరిస్తుందని తెలిపారు. అధిక మాసంలో ఈ పురాణ శ్రవణం అత్యంత ఫలప్రదమని, పూర్వ జన్మ సుకృతం ఉన్నవారికే ఇలాంటి దివ్య జ్ఞానయజ్ఞంలో పాల్గొనే అదృష్టం లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో బ్రాహ్మణ సమారాధనలో భాగంగా 33 మంది పురోహిత దంపతులను ఘనంగా సత్కరించి అధిక మాసం సందర్భంగా అధిక వాయినాలు, వస్త్రాలను అందజేశారు. పట్టణ పురోహిత సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ పాలెపు రామకృష్ణ శర్మ సహకారంతో బ్రాహ్మణ సమారాధన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు 800 మంది భక్తులకు సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, రోజారమణి గార్ల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులందరూ అన్నప్రసాదాలు స్వీకరించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు, పురాణ నిర్వహణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, పురాణ కమిటీ కన్వీనర్ చౌదరి సూర్యకాంత్, కార్యదర్శి రాచమడుగు శ్రీనివాస్ రావు, వాసవి దేవాలయ అధ్యక్షులు పడిగెల పవన్ నిర్వాహకులు ఎల్మి బుచ్చన్న, భోగ శ్రీధర్, వోరి చిన్నరాజన్న, గుండెటి బృగుమహర్షి, రుద్ర సుధాకర్, కటకం రంజిత్, ఎనగందుల రాజేంద్రప్రసాద్, చక్కరి సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక సమగ్ర సవరణపై బిఎల్ఓలకు అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం కోరుట్ల పట్టణ కావేరి గార్డెన్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై బిఎల్ఓ లకు అవగాహన శిక్షణ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, పీసీసీ జనరల్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పరిశీలకులు రుద్ర సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు హాజరై ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై బిఎల్ఓ లకు అవగాహన కల్పించారు. బిఎల్ఓ లకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కిట్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క బిఎల్ఓ వద్ద పిసిసి అందజేసిన కిట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై బిఎల్ఓ లు అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించిన సర్ కార్యక్రమంలో లక్షలాది మంది ఓట్లు గల్లంతయ్యాయని తెలిపారు. బిఎల్ఓ లు ప్రత్యేక శ్రద్ధ వహించి అర్హులైన వారి ఓట్లు రద్దు కాకుండా చూడాలని కోరారు. సర్ పరిశీలకులు రుద్ర సంతోష్ లైవ్ డెమో ద్వారా బిఎల్ఓ లకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, పిసిసి జాయింట్ సెక్రటరీ బండ శంకర్, మెట్ పెల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసోద్దీన్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత, గంగాధర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గుడిని కూల్చివేసిన మున్సిపల్ అధికారులు

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో మద్దనపెల్లి రామకృష్ణ ఇంటిముందు రాములవారి గుడి చిన్నగా కట్టుకుంటే హిందువుల ఆరాధవేమైనా శ్రీరాముల వారి గుడిని కోరుట్ల మున్సిపాలిటీ శాఖ అధికారులు కూల్చివేశారు. రోడ్లపై ఎన్నో మతాలకు చెందిన దర్గాలు చర్చిలు ఉండగా దీనిపై కక్ష కట్టి కూల్చివేయడం చాలా బాధాకరం హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారంటూ హిందువులు ఐక్యతతో యువకులు, పెద్దలు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి కమిషనర్ దేవాలయం వద్దకు చేరుకొని సమస్యను పరిష్కారం చేసి వారే స్వయంగా కొబ్బరికాయ కొట్టి గుడి నిర్మాణాన్ని ప్రారంభించారు. కూల్చివేసిన గుడిని నిర్మాణం చేసుకోవడానికి సహకరించిన కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంతగంగాధర్, కమిషనర్ రాఘవేంద్ర ను భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కస్తూరి లక్షి మనారాయణ, రాష్ట్ర నాయకులు రుద్ర శీను, జగిత్యాల జిల్లా బిజెపి ఎండోమెంట్ సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్ లకు భీముదుబ్బ ప్రజలంతాధన్యవాదాలు తెలిపారు.



కోరుట్ల వార్త



గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని సంగెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కొరకు ఎంపీడీవో రామకృష్ణ స్థల పరిశీలన చేపట్టారు. మన వెంట సర్పంచ్ చీటీ స్వరూప వెంకటరావు, ఉపసర్పంచ్ సుదవేణి మహేష్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సుదవేణి భూమయ్య తదితరులున్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు:

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ వి. రాఘవేంద్ర ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని టిఫిన్ సెంటర్లో, కిరాణా దుకాణాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీన పరుచుకొని 10,000/ రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు అవగాహన కల్పించడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ వి. రాఘవేంద్ర మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తోటి మిత్రుడు

ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండిలో విద్యా భారతి పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన రుద్ర విజయ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న విజయ్ తోటి చదువుకున్న 10వ తరగతి చదివిన మిత్రులు జమ చేసిన 26 వేల రూపాయలను శుక్రవారం విజయ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, నరేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

స్కిల్స్ సెంటర్ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

-కలెక్టర్ హరిత

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 12, ప్రభాతవార్త :



నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణను అందించి, వారి భవిష్యత్తుకు తోడ్పడేలా నిర్మిస్తున్న స్కిల్స్ సెంటర్ఖి భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరలోనే వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో పాత కలెక్టరేట్ భవనం వెనుక భాగంలో రూ. 70 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న స్కిల్స్ సెంటర్ భవన నిర్మాణ పనులను జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ధర్మేందర్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమంలో భాగంగా రూ. 70 లక్షల నిధులతో స్కిల్స్ సెంటర్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ అందుబాటులోకి వస్తే జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణ అందించి వారు స్వయం ఉపాధి పొందేందుకు, సొంతంగా ఎదిగేందుకు గొప్ప అవకాశం లభిస్తుందని అన్నారు. భవన నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పెండింగ్ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఈఈ ధర్మేందర్, జిల్లా సమన్వయకర్త సాంబశివరావు, ఏఈ గోపాల్, టాస్క్ జిల్లా మేనేజర్ రాకేష్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు

-కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, జూన్ 12, ప్రభాతవార్త:

ఈ నెల 13వ తేదీన జిల్లాలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయాన్ని డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గిరిజన సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్, ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ నెల 13వ తేదీన ఉదయం జిల్లాలోని దండేపల్లి మండలం శ్రీ గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం పునర్నిర్మాణం, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో సింగరేణిలో వైద్య పరంగా విధులు నిర్వహించలేని ఉద్యోగుల కుటుంబ



సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తారని, సాయంత్రం శ్రీరాంపూర్ ఏరియాలో ఓపెన్ కాస్ట్ గనులను పరిశీలిస్తారని, అనంతరం మంచిర్యాల పట్టణంలో శ్రీ విశ్వనాథ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని వేంపల్లి ప్రాంతంలో గల పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను డి.సి.పి., మంచిర్యాల శాసనసభ్యులు, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి పరిశీలించారు. తదనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్ ను సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు విజయవంతం

నిర్మల్ జిల్లా ప్రతినిధి: జూన్ 12, ప్రభాతవార్త:



నిర్మల్ జిల్లాలో ఈ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. ఈ సీజన్‌లో జిల్లాలో 1.58 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసి గోదాములకు తరలించామని కలెక్టర్ తెలిపారు. అలాగే 1.75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులు, గోదాములకు పంపించామన్నారు. జొన్న పంట 30 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి రాగా, ఇప్పటివరకు 20 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని, మిగిలిన 10 వేల మెట్రిక్ టన్నులను మరో మూడు రోజుల్లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. వివిధ శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోళ్లు సజావుగా పూర్తయ్యాయని అన్నారు. రానున్న పంట కాలానికి రైతులకు ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. యూరియా లభ్యతపై రైతులు ఆందోళన చెందవద్దని, ప్రస్తుతం జిల్లాలో 10,734 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు తమ అవసరం మేరకు యూరియా బుకింగ్ యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ డీఎం మహేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

దివ్యాంగుల వైద్యానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కళ్యాణం కొమురవ్వకు నలుగురు పిల్లలు. వారిలో ఇద్దరు దివ్యాంగులు. దివ్యాంగురాలైన సాగరిక, దివ్యాంగుడైన వేణు అనారోగ్యానికి గురయ్యారు. వారికి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించారు. కొమురవ్వ భర్త గల్ఫ్ కు వెళ్లి అక్కడే మరణించారు. ఆమెకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు. కూలి పనులకు సైతం కూడా వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి జిల్లా సంక్షేమ అధికారితో విచారణ చేయించి వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. దీంతో వారికి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం రూ.50 వేల చెక్కును అందజేశారు. భవిష్యత్తులో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తమ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు కొమురవ్వ కృతజ్ఞతలు తెలియజేశారు.

భీమేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్.రమాదేవి, డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డూప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఏఈఓ జి.అశోక్ కుమార్, ప్రొటోకాల్, ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు.

15 నుంచి పాఠశాల ప్రారంభం

ఓదెల,ప్రభాతవార్త:



పాఠశాలల జూన్15 నుంచి పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం ఓదెల మండలంలోని ప్రధానోపాధ్యాయులకు అలాగే సి సి హెచ్ కార్మికులకు జెడ్పిఎస్ఎస్ ఓదెలలో పి ఎం పోషణ ఎం. డి. ఎం. నిర్వహణ పైన ఓదెల మరియు పొత్కపల్లి క్లస్టర్ హెచ్.ఎం. ల ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ నిర్వహించారుఈ సందర్భంగా ఎంఈఓ వై. రమేష్,ఓదెల ఇంచార్జి హెచ్ఎం.లక్ష్మీ నారాయణ పలు సూచనలు చేశారుకిచెన్ షేడ్ లు, తరగతి గదులు, నీటి ట్యాంకులు, సంపులు, వాష్ ఏరియా, టాయిలెట్ లు, పాఠశాల పరిసరాలు శుభ్రం పరచుకోవడం మిడ్ డే మీల్స్ లో మెనూ ను పాటించడం,పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు , ఆకు కూరలు అలా పప్పు దినుసులు వాడటం.వారం లో మూడు రోజులు గుడ్లు, మూడు రోజులు రాగి జావను విద్యార్థులకు అందించాలనికూరగాయలను మరియు ఆకు కూరలు ఉప్పు నీటిలో కడగటం, వంట పాత్రలు సరిగ్గా శుభ్రం చేసుకోవడం,వంట చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం,అన్నం వడ్డించే సమయంలో తలకు క్యాప్, ఏప్రాన్ చేతులకు గ్లోవ్స్ ధరించడం, బియ్యంను సరైన ప్రదేశంలో నిల్వ చేయడం,ప్రతీ రోజు ఒక ఉపాధ్యాయుడు ఎం.డి.ఎం. టేస్ట్ చేసిన తర్వాత విద్యార్థులకు అన్నం వడ్డించడం క్యూ లైన్ పాటించడం, సరియైన తాగు నీటిని ఏర్పాటు చేయడం.అలాగే ప్రతీ పాఠశాలలో పది శాతం ఎన్రోల్మెంట్ పెంచడం. మొదటి రోజున విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో గుంపుల హెచ్ఎం.కరుణాకర్ రెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట కార్మికులు, సి ఆర్ పి పాల్గొన్నారు.

100 కెవిఏ నూతన డీటీఆర్ ప్రారంభించిన సూపరింటెండెంటింగ్ ఇంజనీర్

వేములవాడ, ప్రభాతవార్త:

న్యూ అర్బన్ కాలనీలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారం, ఎస్ఎస్ 44/160 కెవిఏ సాయిబాబా టెంపుల్ డీటీఆర్‌పై లోడ్ తగ్గించేందుకు నూతనంగా 100 కెవిఏ నూతన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్)ను ఏర్పాటు చేశారు. శుక్రవారం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఈ డీటీఆర్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీటీఆర్ ఏర్పాటు ద్వారా వినియోగదారులకు మెరుగైన వోల్టేజీతో నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ఆణిముత్యం మైలారపు లింబాద్రి

మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్
రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
మున్సిపల్ చైర్మన్ లింబాద్రికి సన్మానం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని చంపాపేట్ సాము సరస్వతి గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన అభినందన సత్కార కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కి ఘన సన్మానం లభించింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆర్యవైశ్య సమాజానికి చెందిన ప్రజాప్రతినిధిగా విజయం సాధించి, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన నేపథ్యంలో ఆయనను మహాసభ నాయకులు సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమర వాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్లూమ్స్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు టి.జి. వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మైలారపు లింబాద్రి కి శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందించారు. జగిత్యాల జిల్లాలో ఆర్యవైశ్య సమాజానికి ఎనలేని సేవలు అందిస్తున్న మైలారపు లింబాద్రి ఆణిముత్యం లాంటి వారని మాజీ మంత్రి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ప్రశంసించారు. మెట్‌పల్లి పట్టణ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో చైర్మన్ లింబాద్రి చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పలువురు ఆర్యవైశ్య



సంఘం వక్తలు పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న లింబాద్రి సేవలను గుర్తిస్తూ రాష్ట్ర స్థాయిలో సత్కరించడం మెట్‌పల్లి పట్టణానికి గర్వకారణమని అభిప్రాయపడ్డారు. సన్మానం అనంతరం మాట్లాడిన మైలారపు లింబాద్రి తనకు ఈ గౌరవం దక్కడం ఆనందంగా ఉందని, తనపై నమ్మకం ఉంచిన ప్రజలకు, సత్కరించిన ఆర్యవైశ్య మహాసభ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవే తన లక్ష్యమని, మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారం కూడా నిర్వహించగా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన పలువురు ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులను సైతం ఘనంగా సన్మానించారు. మహాసభ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సామాజికవేత్తలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశం అభివృద్ధి

బిజెపి పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన సుపరిపాలన దినోత్సవాల నేపథ్యంలో మెట్‌పల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ధోనికెల నవీన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకు పోతోందని, పేదలు, రైతులు, మహిళలు, యువతకు ప్రయోజనం చేకూరేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా కోట్లాది మంది పేదలకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు, జనధన్ ఖాతాల ద్వారా బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేశారని పేర్కొన్నారు. ఉజ్వల యోజన కింద కోట్లాది కుటుంబాలకు ఎల్పీజీ కనెక్షన్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యాలు కల్పించారని వివరించారు. ఆయుష్మాన్ భారత్, ఈసంజీవని, ఉచిత టీకా కార్యక్రమాలు వంటి పథకాల ద్వారా ప్రజల ఆరోగ్య భద్రతకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ధోనికెల నవీన్ తెలిపారు. పేదల గృహ నిర్మాణం, డిజిటల్ సేవల విస్తరణ, సౌరశక్తి ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు దేశాభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఆకాంక్షించిన సుపరిపాలనను ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్నారని, విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఆయన పాలన యొక్క ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. దేశాన్ని ప్రపంచ వేదికపై మరింత బలమైన స్థానంలో నిలబెట్టేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్, కౌన్సిలర్ బొడ్ల వసుధ నాగేష్, బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి కృష్ణమూర్తి, జుంగుల అనిల్ గౌడ్, కలికోట శ్రీకాంత్, బత్తుల జగదీశ్వర్, మద్దెల లావణ్య, తోకల సత్యనారాయణ, సుంకే అశోక్, పాసికంటి శ్రీనివాస్, శంకు ప్రసాద్, శంభోజి వివేక్, ఫిరోజ్ హైమద్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



పదోన్నతి పొందిన చంద్రశేఖర్‌కు సన్మానం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసి రికార్డ్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన దువ్వాక చంద్రశేఖర్ ను కళాశాల ప్రిన్సిపల్, మరియు ఉపన్యాసకులు శుక్రవారం శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ కళాశాలలో చేసిన సేవలను ప్రిన్సిపల్, ఉపన్యాసకులు కొనియాడారు. భవిష్యత్తులో పనిచేస్తున్న ఉద్యోగంలో మంచి గుర్తింపు పొంది మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన పదోన్నతి పై వెళ్తున్న చంద్రశేఖర్ మాట్లాడుతూ సన్మానించిన ప్రిన్సిపల్ మరియు ఉపన్యాసకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, మెట్టుపల్లి కళాశాలను వదిలి వెళ్లడం బాధాకరంగా ఉందని ఇక్కడ ప్రిన్సిపల్ మరియు ఉపన్యాసకుల సహాయ సహకారాన్ని ఎన్నడు మరచిపోలేనని భవిష్యత్తులో పదోన్నతి పొందిన ఉద్యోగంలో ఉన్నత సేవలందించి మంచి గుర్తింపు పొందుతానని తెలియజేశారు. కే సమావేశంలో ప్రిన్సిపల్, ఉపన్యాసకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాలివానకు కూలిన నిమ్మతోటలు

శాలిగౌరారం , ప్రభాతవార్త జూన్ 12 నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం పెర్క కొండారం గ్రామ పాత కొండారం రెవెన్యూ శివారులో గురువారం సాయంత్రం వచ్చిన గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలుల ధాటికి పలువురు రైతుల నిమ్మతోటలు నేలకొరిగాయి. గ్రామ శివారులో మంగదుడ్ల బలరాంకు చెందిన 40 నిమ్మచెట్లు, మంగదుడ్ల కృష్ణకు 20 చెట్లు, మన్యం మల్లయ్యకు 40 చెట్లు, గంట జానయ్యకు 25 చెట్లు, ఆలూరి జాన్ రెడ్డికి 17 చెట్లు నేలకూలాయి. మొత్తం 142 చెట్లు కూలిపోయాయి. చెట్లుకు సుమారు ..10 వేల చొప్పున నష్టం వాటిల్లింది. 10 నుంచి 15 సంవత్సరాలుగా పెట్టుబడి పెట్టి, కష్టపడి పెంచిన తోటలు ఒక్క గాలివానకు నేలమట్టం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నష్టపోయిన తమను ఆదుకోవాలని, తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని బాధిత రైతులు కోరుతున్నారు.

గ్రామాలలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదును బహిష్కరించండి

రాష్ట్ర ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చైర్మన్ తిప్పారపు

జమ్మికుంటప్రూజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా స్థానిక బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ప్రారంభించడం సిగ్గుచేటని, గ్రామాలలో బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు బహిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తిప్పారపు సంపత్ శుక్రవారం హుజూరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రెండున్నరేళ్లుగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నేరవేర్చలేదని అలాంటప్పుడు తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడాన్ని ఏ వర్గ ప్రజలు కూడా సహించరని, కల్లబొల్లి కబుర్లతో నియోజకవర్గ ప్రజలను తప్పుదారి పట్టించి సానుభూతితో గెలిచిన కౌశిక్‌రెడ్డి. గడిచిన రెండున్నర సంవత్సరాలలో అధికారులను, వ్యాపారులను వేదింపులకు గురిచేసాడని, నియోజకవర్గానికి, జిల్లాకు సంబంధంలేని అంశాలపై కాలక్షేపం సంఘటనలకు పాల్పడ్డాడని, నియోజకవర్గ ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా మర్చిపోయిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లకే పరిమితమైపోయాడని తిప్పారపు సంపత్ తీవ్రంగా మండిపడ్డారు. అలాంటప్పుడు బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం వల్ల



నియోజకవర్గ ప్రజలకు ఏం మేలు జరుగుతుందని సంపత్ సూటిగా ప్రశ్నించారు. మరో పక్క రాష్ట్ర మాజీ మంత్రి త్రిబుల్ షుటర్‌గా చెప్పుకునే హరీష్‌రావును సూటిగా ప్రశ్నిస్తున్న.. 2020 దుబ్బాక ఉప ఎన్నిక ఇంచార్జిగా అక్కడికి పంపుతే.. అక్కడ రఘునందన్‌రావు ఎలా గెలిచాడు..? 2021 హుజురాబాద్ ఉప ఎన్నిక ఇంచార్జిగా ఇక్కడికి పంపితే ఈటల రాజేందర్ ఎలా గెలిచాడు..? నిన్నగాక మొన్న 2025 జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక ఇంచార్జిగా కేసిఆర్ హరీష్‌రావును పంపిస్తే.. నవీన్ యాదవ్ ఎలా గెలుపొందాడు..? మూడు చోట్ల అడుగుపెట్టిన హరీష్‌రావు ముగ్గురు ఓటమి పాలైయ్యారని ఇప్పుడు హుజురాబాద్‌లో అడుగుపెట్టి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఓటమి చెందడం గ్యారంటీ అని తిప్పారపు సంపత్ జోస్యం చెప్పారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అంతర్గత కుమ్ములాటలతో అతలాకుతలం అవుతున్నదని ఎమ్మెల్యే వెంట ఉండి, ఆయనకు సహకరించిన నేతలకు ఇప్పటికి ఏ దిక్కులేదని, ఇప్పుడు సభ్యత్వాలు చేసి ఏం సాదిస్తావని కాంగ్రెస్ సీనియర్ నేత తిప్పారపు సంపత్ ప్రశ్నించారు. ప్రెస్‌మీట్‌లలో కాంగ్రెస్ పార్టీని దూషిస్తే.. రేపు ఓట్లు రాలుతాయని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కలలు కంటున్నాడని, హుజురాబాద్ ప్రజల అభివృద్ధిపై వారి అశయాలపై ఎన్నడో నీళ్లు చల్లావని నువ్వు మాటల నాయకుడివని, చేతల నాయకుడివి కాదని తిప్పారపు సంపత్ విలేకరుల సమావేశంలో తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నీ వల్ల నష్టపోయిన మీ బిఆర్ఎస్ పార్టీ నేతలే అడ్డుకుంటారన్న నగ్న సత్యాన్ని ఎమ్మెల్యే గుర్తించుకోవాలని కాంగ్రెస్ పార్టీని దూషించడం మానకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ తీవ్రంగా హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

ఇండ్ల పురోగతిని అధికారులు పరిశీలించాలి

జిల్లాలో 2,834 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,367 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,798 ముగ్గు పోశామని, 5,014 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 4,362 ఇండ్లు గోడల లెవెల్ లో, 4,012 స్లాబ్ లెవెల్ లో, 2,834 ఇండ్లు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారికి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు. ప్రతి ఎంపీడీఓ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం కావాలని మండలానికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లి ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఇటుకులు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు లబ్ధిదారులకు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు వినియోగించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని, సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓలు ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇండ్ల నిర్మాణాలకు ఎక్కడా ఇసుక కొరత లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : సిరిసిల్ల బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాల లో అద్భుత ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. తంగళ్ళపల్లి మండలంలోని బాలికల టీజీఎంఆర్ఎస్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బ్రుస కౌసర్ 1000 మార్కులకు 985 మార్కులు, బైపీసీ విభాగంలో నందిని 1000 మార్కులకు 977 మార్కులు సాధించినందుకు ప్రతిభా పురస్కారం ఒక్కరికి రూ.15 వేల చొప్పున ఇద్దరికి మొత్తం రూ.30వేలు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అయేషా తలత్, సంబంధిత పాఠశాలల ఇంచార్జి ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలోని బిజేఆర్ వ్యవసాయ కళాశాల,ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా. ఉపేందర్ మాట్లాడుతూ వ్యవసాయ విద్య పరిశోధన విస్తరణ సేవల ద్వారా రైతాంగ అభివృద్ధికి విశ్వవిద్యాలయం గత 62 సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తోందని తెలిపారు.విద్యార్థులు విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యతలను పెంపొందించుకొని విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అలాగే ఓఐఎస్ఏ డా. పి. మధుకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, విశ్వవిద్యాలయ ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు.అనంతరం విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, వ్యవసాయ పరిశోధనల్లో నమోదైన పురోగతి, రైతాంగ సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో భాగంగా బీజేఆర్ వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థి ఆర్.ఛత్రపతి ఇటీవల న్యూఢిల్లీ లో జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్లో విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించి పాల్గొన్నందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూ.50,000 నగదు బహుమతిని మంజూరు చేయగా అసోసియేట్ డీన్ డా. ఎస్. ఉపేందర్ ఛత్రపతికి రూ.50,000 విలువైన చెక్కును అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా.ఉపేందర్,ఓఐఎస్ఏ డా. మధుకర్ రావు,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియుద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్ కార్యక్రమం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండల కేంద్రంముతో పాటు ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో బీజేపీ నాయకులు టిఫిన్ బైటక్ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిధిగా ఓబిసి రాష్ట్ర కార్యదర్శి ఆడిచెర్ల రాజు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో టిపిన్ బైటక్ నిర్వహించి నాయకులు,కార్యకర్తలతో కలసి అల్పాహారం ఆరగించారు. ఈ కార్యక్రమంలో



నాయకులు బత్తిని స్వామి,దేశెట్టి శ్రీనివాస్,అనగోని అవినాష్,తిప్పారపు శ్రావణ్,మ్యాకల మల్లేశం,చిమ్మనగొట్టు శ్రీనివాస్,పున్ని సంపత్,లంకోజ్ చంద్రం,కూనబోయిన బాలరాజు,అక్కం నాగరాజు, కొనబోయిన పరుశురాం,అవినాష్, ప్రశాంత్,నాగరాజు, పరశురాములు, హరీష్,అజయ్, వినయ్, కనకయ్య,మధు పాల్గొన్నారు.

ఎమ్మార్వోను సన్మానించిన పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు అభిలాష్

ముస్తాబాద్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా పిడీ ఎస్ యు అధ్యక్షులు కొప్పు అభిలాష్ ముస్తాబాద్ ఎమ్మార్వో మహమ్మద్ అబ్దుల్ ఫారూఖ్ ను శుక్రవారం శాలువాతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కొప్పు బాబు,దినేష్‌లు



సిరిసిల్ల వార్త



ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లల్ని చదివించాలి

-దమ్మనపేటలో బడిబాట



గంభీరావుపేట, ప్రభాతవార్త:ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లల్ని చదివించాలని గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గంభీరావుపేట మండలం దమ్మనపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించి వ్యయ ప్రయాసాలకు గురికావద్దని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మోలిక వసతులు కల్పించడంలో పాఠశాలకు అండగా ఉంటామని సర్పంచ్ ఈ సందర్భంగా వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఉచిత పుస్తకాలు స్కాలర్షిప్ మధ్యాహ్న భోజనము లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని ఇంటింటా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ, ఉప సర్పంచ్ హమీద్, వార్డు సభ్యులు స్వామి లతోపాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పల్లగుట్టను కబ్జాదారుల నుండి కాపాడుకుందాం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

నామాపూర్ గూడూరు గ్రామాల మధ్య వున్న పల్లగుట్టనీ కబ్జాదారుల చెర



నుండి విముక్తి చెయాలని బీజేపీ నాయకులు అంజగౌడ్ ఆధ్వర్యములో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 410 సర్వే నెంబర్ లో వున్న 116 ఎకరాల భూమికి 50 ఎకరాల భూమిని ఎస్సీ,ఎస్టీల కు ఇవ్వగా,మిగతా భూమి కబ్జారాయుళ్ళ ఆధీనములో వుందని,వెంటనే అధికారులు ఈ భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.లేని యెడల ఈ నిరసన కార్యక్రమాన్ని ఇదే విధముగా కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు,సంతోష్ రెడ్డి,నరసింహా రెడ్డి,శీలం రాజు,చాకలి రమేష్,శీలం స్వామి,చిటినేని శ్రీనివాస్ రావు,లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల టిఫిన్ బైటక్

ముస్తాబాద్ ప్రభాత వార్త:

నరేంద్రమోడీ భారత ప్రధాన మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో చేపట్టిన (మన బడి మన బాధ్యత)కార్యక్రమములో భాగంగా ముస్తాబాద్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో టిఫిన్ బైటకు అనే కార్యక్రమాన్ని బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి ఆధ్వర్యములో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య,మెరుగైన వసతులు అందించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.20 వేల సైకిల్స్ ను ఉచితంగా విద్యార్థులకు అందజేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మళ్లరపు సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్,అవునూర్ గ్రామ సర్పంచ్ నక్కదాసరి రవి,కోల కృష్ణ,మల్లీశ్వరి,చిగురు వెంకన్న,శ్రీనివాస్ రావు,వరి వెంకటేష్,పొన్నం అనిల్,వేణు,బాధ నరేష్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

-విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

-మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యకు అండగా నిలిచిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం నిరక్ష్యం చేస్తోందని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నాయకురాలు దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూవేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం ఆందోళన కలిగించే విషయమని ఆమె పేర్కొన్నారు. బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు కళాశాలల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు విద్యను కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను క్రమం తప్పకుండా విడుదల చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా నిరక్ష్య వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు.ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆమె కోరారు.లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వం గమనించాలని హెచ్చరించారు.

రాజీ మార్గమే.. రాజ మార్గం

జూన్ 20న జాతీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి రత్న పద్మావతి

-సత్వర న్యాయం.. సమన్యాయం : న్యాయమూర్తి నాగేశ్వరరావు

జగిత్యాల, టౌన్ ప్రభాత వార్త:



ప్రజలకు త్వరితగతిన, సుల భంగా, తక్కువ ఖర్చుతో న్యాయం అందిం చాలనే లక్ష్యంతో రాజీ మార్గమే రాజ మార్గంగా జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి రత్న పద్మావతి తెలిపారు.శుక్రవారం జిల్లా కోర్టు సముదాయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కోర్టులతో పాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సహకారంతో నిర్వహించనున్న ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా పరిష్కరించదగిన అనేక రకాల కేసులను విచారించి పరస్పర అంగీకారంతో పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.చెక్కు బౌన్స్ కేసులు, బ్యాంకు రుణాలకు సంబంధించిన వివాదాలు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, కుటుంబ వివాదాలు, విద్యుత్ బిల్లుల వివాదాలు, రెవెన్యూ సంబంధిత సమస్యలు, కార్మిక వివాదాలు, వినియోగదారుల ఫిర్యాదులు, ట్రాఫిక్ చలానాలు, ఇతర రాజీ ద్వారా పరిష్కరించదగిన సివిల్ మరియు క్రిమినల్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.జిల్లా న్యాయ సేవల సంస్థ కార్యదర్శి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి మరిన్ని వివరాల కోసం జిల్లా న్యాయ సేవల సంస్థ, జగిత్యాల కార్యాలయాన్ని లేదా సమీప న్యాయ సేవల కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.జిల్లాలోని ప్రజలు, న్యాయవాదులు, ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, బీమా సంస్థలు మరియు సంబంధిత పక్షాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీనియర్ సూపరింటెండెంట్, శ్రీనివాస్, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ సాగు.. అరుదైన గౌరవం

-వెల్దుర్తి రైతు రామకిషన్‌కు 'ఉత్తమ రైతు' పురస్కారం అందజేసిన మంత్రి తుమ్మల

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున రాజేంద్రనగర్‌లోని యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో అభ్యుదయ రైతులకు అవార్డుల ప్రధానం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు కోలుగోని రామకిషన్ ఉమ్మడి రాష్ట్రంలో అత్యుత్తమ వ్యవసాయ విధానాలను అవలంబించినందుకు గాను ప్రతిష్టాత్మక 'ఉత్తమ రైతు పురస్కారం'దక్కించుకున్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,విశ్వవిద్యాలయ ఉపకులపతి సమక్షంలో రామకిషన్‌కు ఈ అవార్డును ప్రధానం చేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి,వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు,సలహాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ రామకిషన్ సాగిస్తున్న సాగు విధానం తోటి రైతులకు ఆదర్శంగా నిలిచిందని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు.ఆయన తన స్వల్ప భూమిలోనే వరి,మొక్కజొన్న, నువ్వులు, పసుపు వంటి వాణిజ్య పంటలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి కూరగాయల సాగును లాభసాటిగా మార్చుకున్నారు. ముఖ్యంగా నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో బిందు సేద్యం పద్ధతిని అమలు చేస్తూ,ఆరుతడి విధానంలో వరి సాగు చేపట్టి తక్కువ నీటితోనే అధిక దిగుబడులను సాధించి రికార్డు సృష్టించారు.శాస్త్రీయ పద్ధతులను జోడించి వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపారంగా మార్చవచ్చని నిరూపించినందుకు గాను యూనివర్సిటీ వర్గాలు ఆయనను ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేశాయి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ రంగ ప్రముఖులు, శాస్త్రవేత్తలు,వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన రైతాంగం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కండ్లపల్లిలో ఘనంగా 'బడిబాట' కార్యక్రమం

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యం

ప్రధానోపాధ్యాయులు కాసం వేణుగోపాల్

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొండపల్లి గ్రామంలో ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ధ్యేయంగా ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయ వంతంగా నిర్వహించారు. గ్రామంలోని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి ఇంటింటికీ తిరుగుతూ విద్యావ్యాప్తిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని బడిలో చేర్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఈ సందర్భంగా వారు గ్రామస్థులకు వివరించారు.గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో పాఠశాల విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్య ప్రాముఖ్యతను తెలిపే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తోగిటి సత్తవ్వ మాట్లాడుతూ... గ్రామంలోని ఏ ఒక్క చిన్నారి కూడా చదువుకు దూరం కాకూడదని, ప్రతి తల్లిదండ్రులూ తమ పిల్లలను పాఠశాలకు పంపి ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరి సహకారంతో ఈ విద్యా సంవత్సరం వంద శాతం ప్రవేశాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తోగిటి సురేందర్,గ్రామ ఉపసర్పంచ్ ఎనగంటి రమేష్, వార్డు సభ్యులు పొలాస వెంకటేష్, పూదరి రాజం, గోపి రాజన్న, ఉరడి రాజేందర్, గంగాధరి సంజన, శ్యామల, యశోద, పోతుగంటి సులోచన తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసం వేణుగోపాల్, ఉపాధ్యాయులు ఎం. లచ్చయ్య, ఈ. సత్యనారాయణ, జి. మధుసూదన్, ఎన్. భూమారెడ్డి, బి. ప్రమీల, సిహెచ్. సూర్య ప్రకాష్, గ్రామ యువజన సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



జగిత్యాల వార్త



కండెన కుంటలో ముగిసిన వడ్ల కొనుగోళ్లు

హమాలీలను ఘనంగా సన్మానించుకున్న గ్రామ సర్పంచ్ నర్సయ్య

బీర్‌పూర్ ప్రభాత వార్త:



బీర్‌పూర్ మండలంలోని కండెన కుంట గ్రామ పంచాయతీ పరిధిలో వరి ధాన్యం (వడ్ల) కొనుగోలు ప్రక్రియ నేటితో విజయవంతంగా ముగిసింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి , చాలా తక్కువ సమయంలోనే కొనుగోళ్లను పూర్తి చేయడం విశేషం.ఎండలను సైతం లెక్కచేయకుండా రాత్రింబవళ్లు శ్రమించి, కొనుగోళ్ల వేగంగా పూర్తి కావడానికి సహకరించిన హమాలీల కష్టాన్ని గ్రామస్తుల తో కలిసి గ్రామ సర్పంచ్ నర్సయ్య అభినందించారు. తక్కువ సమయంలోనే కొనుగోళ్లు ముగిసిన ఆనందంలో గ్రామంలో హమాలీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి మిఠాయిలు తినిపించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సయ్య, గ్రామ కార్యదర్శి నరేష్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సకాలంలో కొనుగోళ్లు పూర్తి కావడం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

దౌర్జన్యం చేస్తున్న కూతురుపై తండ్రి ఫిర్యాదు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తన పెద్ద కూతురు పద్మ తన పేరు మీద ఉన్న ఇంటిని అక్రమంగా గ్రామ పంచాయతిలో మార్పించు కోవడమే కాక తన జీవితావసరాల కోసం దాచుకున్న రూ. 10 లక్షలను బలవంతం గా తీసుకొని పోషించక తన భర్త తో కలిసి దౌర్జన్యం చేస్తోందని తన ఇల్లును తన పేరిట మార్పించాలని, తీసుకున్న రూ. 10 లక్షలు ఇప్పిస్తూ ప్రతి నెల పెద్ద కూతురు పద్మ, చిన్న కూతురు వరలక్ష్మి, మరణించిన కొడుకు మల్లేశం భార్య అయిన కోడలు భాగ్య నుంచి ప్రతి నెల పోషణ, వైద్య ఖర్చుల కోసం ఒక్కొక్కరి నుంచి రూ. 5 వేలు ఇప్పించాలని జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన గోస్కుల బుచ్చయ్య (80)అనే వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించి అయన సాయం తో జగిత్యాల ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా వృద్ధుల పోషణ, రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో ఆయన విలేకరులకు తన గోడు వినిపించారు.తనకు సంబందించిన ఇంటిని తన పెద్ద కూతురు పద్మ అక్రమంగా గ్రామ పంచాయతీ లో తన పేరిట మార్పు చేసుకుందని, అంతే కాకుండా తన జీవితావసరాల కోసం దాచుకున్న రూ. 10 లక్షలు బలవంతం గా తీసుకొని ఇవ్వమని ప్రాధేయ పడితే కూతురు, అల్లుడు తనపై దౌర్జన్యం చేస్తున్నారని, నా ఆస్తి ని మొత్తం తన కూతుర్లు ఇద్దరికీ, మరణించిన కొడుకు కు సమానంగా పంచి ఇచ్చానని, వారు ప్రతి నెల పోషణ, వైద్యఖర్చులు ఇవ్వకపోవడంతో వృద్దాప్యంలో పలు ఆర్థిక, శా రీరక ఇబ్బందులు పడుతున్నానని, నా పెద్ద కూతురు అక్రమంగా మార్పు చేసుకున్న తన ఇంటిని తన పేరు మీద మార్పించాలని, తన నుంచి బలవంతం గా తీసుకున్న రూ. 10 లక్షలను, పోషణ, వైద్య ఖర్చులు ఇప్పించాలని,ఈ విషయంలో కలెక్టర్, ఎస్పీ లకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు వెల్ ముల ప్రకాష్ రావు, ఎం. డి. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

జాప్యం తావు లేకుండా చూడాలి

కలెక్టర్ చిత్రా మిశ్రాజిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం..

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్2010 అమలు, ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, అనుమతుల జారీ ప్రక్రియపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఆసుపత్రుల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులను సంబంధిత అధికారులు సంయుక్తంగా సమన్వయంతో తనిఖీలు చేయాలని సూచించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అనుమతులను పరిశీలించిన అనంతరం మాత్రమే నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్ఓసీలు) జారీ చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మూడు నెలల లోపల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్ప్‌లైన్ ద్వారా ఇతరత్రా ఇబ్బందులు..రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలు, సాంకేతిక సమస్యలు, అనుమతుల అంశాలపై మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రైవేట్ వైద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్2010 ప్రకారం అన్ని వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్ పొందడం ద్వారా వైద్య సేవల నాణ్యత, పారదర్శకత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీరామ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పోలీసు శాఖ ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు ఆకుల శైలజ, ప్రధాన కార్యదర్శి మహేష్ కోశాధికారి నీలిమా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చుదాం..

బడిబాట కార్యక్రమంలో కార్పొరేటర్ చాడగొండ కవితా బుచ్చిరెడ్డి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

డివిజన్ ప్రజలందరూ తప్పకుండా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని 44వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కవితా బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సప్తగిరి కాలనీలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యాధునికమైన వసతులతో పాటు, మంచి విశాలమైన ఆటస్థలం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అందువల్ల ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, అనుభవజ్ఞులైన, అత్యంత ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు పాఠశాలలో ఉన్నారని, తప్పకుండా ప్రజలు ఈ అవకాశం ఉపయోగించుకొని పిల్లలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు మురుమూరి రాజేందర్ మాట్లాడుతూ 15వ తేదీ నుండి పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నాయని, విద్యార్థులకు కావలసిన పుస్తకాలు, నోటు పుస్తకాలు అన్ని పాఠశాలకు వచ్చి ఉన్నాయని, 15 వ తేదీన పిల్లలందరూ పాఠశాలలో చేరాలని వారు కోరారు. బడి ఈడు పిల్లలందరూ కూడా బడుల్లోనే ఉండాలని, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సప్తగిరి కాలనీలో అధునాతనమైన ఐఎఫ్పి ప్యానల్స్ తో పాటు నూతన టెక్నాలజీ కలిగిన తరగతి గదులు ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత బోధన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, ఉపాధ్యాయులు గాజుల రవీందర్, తూముల తిరుపతి, సిహెచ్ శ్రీనివాస్, జి.ప్రసాద్ రావు, శంకరయ్య, భారతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



దూసొళ్ల కుంట అక్రమంగా కబ్జా...

జిల్లా ప్రజావాణిలో గ్రామస్తుల ఫిర్యాదు

జిల్లా అధికారి ఆదేశాల మేరకు, హద్దులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని పచ్చునూర్ గ్రామంలోని దూసొళ్ల కుంట ప్రభుత్వ భూమిని కొందరు అధికార బలంతో కబ్జా చేసి సాగు చేస్తున్నారని యాదవ నగర్ చెందిన కొందరు గ్రామస్తులు మే 11 న, జిల్లా ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల రెవెన్యూ అధికారులు పచ్చునూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 737 దూసొళ్ల కుంట, యాదవ్ నగర్, పాత స్మశాన వాటిక ప్రభుత్వ భూమిని సర్వే చేపట్టి హద్దులు, బోర్డు ఏర్పాటు చేశారు. దూసొల్లకుంట ప్రభుత్వ భూమిని యాదవ్ నగర ప్రజల కోసం స్మశాన వాటిక కోసం ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా మానకొండూరు తాహసిల్దార్ విజయ్ కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమీ, కుంట శిఖాలను అక్రమంగా కబ్జా చేస్తే వారిపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలోని ప్రభుత్వ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అశోక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పాఠశాల పునఃప్రారంభానికి సౌకర్యాలు సిద్ధంగా ఉండాలి

అదనపు కలెక్టర్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమంలో భాగంగా ఎలగందల్, కొత్తపల్లి మండలంలోని విద్యాసంస్థలను సందర్శించి మౌలిక వసతుల పరిస్థితిని కరీంనగర్ జిల్లా అదనపు పాలనాధికారి డాక్టర్ అశ్వని తానాజీ వాకడే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎలగందల్ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, కేజీబీవీ, సాంఘిక సంక్షేమ హాస్టళ్లను సందర్శించి,అక్కడ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భవనాల మరమ్మతులు, తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్ మరియు ఇతర సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.పరిశీలనలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అన్ని వసతులతో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యాసంస్థలను సన్నద్ధం చేయడం అధికారుల బాధ్యత అని పేర్కొన్న అదనపు కలెక్టర్, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో టీజీడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, ప్లానింగ్ సమన్వయాధికారి మిలుకూరి శ్రీనివాస్, కొత్తపల్లి మండల విద్యాధికారి తుమ్మా ఆనందం, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



బదిలీపై వెళ్తున్న అసిస్టెంట్ మేనేజర్ కి ఘనంగా సన్మానం..

మానకొండూర్,ప్రభాతవార్త :

మానకొండూర్ మండలంలోని వెల్జి గ్రామ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ ఉప్పాడ సాయి శివ బదిలీపై వెళ్తుండగా శుక్రవారం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. ముందుగా బదిలీపై వెళ్తున్న అసిస్టెంట్



మేనేజర్ సాయి శివకి బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, గ్రామస్తులు, బ్యాంక్ సిబ్బంది పూలమాల, శాలువా కప్పి, సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ గా సాయి శివ మూడేళ్ల పాటు ప్రజలకు ఎంతో సేవ అందించారని వారి సేవల పట్ల గ్రామస్తులు కొనియాడారు. గ్రామంలోని బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ బదిలీపై చెన్నై కి ఉన్నత పదవులపై వెళ్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో సాయి శివ మరింత ఉన్నత పదవులు పొందాలని, ప్రజలకు మరింత సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, క్యాషియర్ కృష్ణ కాంత్, ముని ప్రసాద్, దివ్య, గ్రామస్తులు నూతి శ్రీనివాస్, మడ్డి చంద్రయ్య, తెలుపునూరి వీరేశం, ఎండి సత్తార్, మాసం ఎల్లయ్య, గంప మొగిలి, పినమల్ల శ్రీధర్, నరేందర్, ముఖేష్, బాబు, సీఏలు వనిత, అరుణ, భాగ్య, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పారమిత విద్యార్థులు

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:

కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కె. విశిష్ట, 8వ తరగతి చదువుతున్న ఎ. నిహారిక 5వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు బాలాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా బాక్సింగ్ క్రీడా సమాఖ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో కె. విశిష్ట 6467 కేజీలు విభాగంలో, విజ్ఞాన నిహారిక 4649 కేజీల విభాగంలో ప్రతిభ కనబరచి నేడు హైదరాబాద్ నగరంలోని ఆలె నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో తెలంగాణ బాక్సింగ్ చాంపియన్ షిప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను, బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద రావు, హనుమంతరావు, ప్రధానో పాధ్యాయుడు ప్రశాంత్, బాలాజి, కవిత, ప్రసాద్, తదితరులు అభినంధించారు.



సర్పంచ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో జెడ్ .పి .హెచ్. ఎస్. పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని సర్పంచ్ కె. మధుసూదన్ ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మెరుగైన విద్య తో పాటు పౌష్టికాహారా న్ని ,గుడ్లు, రాగిజావ, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేస్తున్నారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా కరాటే శిక్షణను ఇంకా నాణ్యమైన విద్య బోధన ఐ. ఎఫ్. బి. ప్యానెల్ బోర్డు సహాయంతో కంప్యూటర్ విద్యను మొదలైన అన్నింటిని ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారని పేర్కొన్నారు. బడి బాటలో భాగం కోరపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని సర్పంచ్ మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులను పి. రాజయ్య, పెండెం శ్రీనివాస్, కుమారస్వామి, విజేందర్ రెడ్డి, క్రాఫ్ట్ టీచర్ శ్రీమాన్, సి .ఆర్ .పి .గుర్రప్పలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే లక్ష్యం:
బీజేపీ మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్

ప్రభాతవార్త.కమలాపూర్:

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఈ నెల 13న 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం భీంపల్లి గ్రామంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కమలాపూర్ మండల ఇన్‌ఛార్జ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, నేడు కమలాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. నేటి ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ఇవి కీలకమని తెలిపారు.అదేవిధంగా ఈ నెల 16న మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటిని సందర్శించాలని సూచించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేసి, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యాన్ని గుర్తించి పిల్లలను అక్కడ చేర్పిస్తే మన ఊరి 'మన బడి'ని మనమే కాపాడుకున్న వాళ్లమవుతామని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూపతి ప్రవీణ్, ఎగ్గోజు శ్రీనివాస్, సముద్రాల మొగిలి, మాజీ సర్పంచ్ రాంపురం రమేష్, మహారాజు జగన్నాథం, తోట శ్రీకాంత్, తోట రాంప్రసాద్, కురుమళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్..

మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆదేశానుసారం శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రం లో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు సంపెల్లి సంపత్ రావ్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు



దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ నిర్వహించనున్న స్వచ్ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించడం సమాజం యొక్క బాధ్యత అని అన్నారు. స్థానిక ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి, పాఠశాలల పరిశుభ్రత మరియు అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. సమాజంలోని ప్రతి వ్యక్తి పాఠశాలల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే భావితరాలకు మెరుగైన విద్యా వాతావరణం అందించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్, కంకణాల సురేందర్ రెడ్డి, తాళ్ల లావణ్య, సామ కర్ణాకర్ రెడ్డి, చింతల ఐలయ్య, అసాల సుధాకర్, మురహరి గోపాల్, రావుల విజయ్ బాబు, మట్ట పవన్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, చదువు సాయిరెడ్డి, జంగం సమ్మయ్య, ఇంగ్లే రమేష్, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, కమ్మగోని అజయ్, చెవుల దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం మెంబర్ గా రమేష్ కు ఘన సన్మానం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త

హుజరాబాద్ పట్టణంలోని స్థానిక టాప్ రా కార్యాలయంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం మెంబెర్ గా నియమింపబడిన సబ్బని రమేష్ ను పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ తెలంగాణ ఫిలిం అసోసియేషన్ స్టేట్ ఆర్గనైజర్ సందెల వెంకన్న లు మాట్లాడుతూ హుజురాబాద్ పద్మశాలి ముద్దుబిడ్డ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికెట్ పొందడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. సభ్యుని రమేష్ గత 20 సంవత్సరాలుగా బిజెపి పార్టీకి కృషి చేస్తున్న ఫలితంగా వారికి ఈ పదవి లభించడం పట్ల హుజురాబాద్ కు గర్వకారణమని, వారి నియామకం వలన హుజురాబాద్ కీర్తి పతాకం రాష్ట్రస్థాయిలో ఎగరవేయడం పట్ల గర్వంగా ఉందని తెలిపారు. ఇకముందు రమేష్ ఇంతకన్నా రెట్టింపు ఉత్సాహంతో పార్టీతో పాటు సమాజానికి సేవ చేస్తూ అదే విధంగా ఫిలిం బోర్డు మెంబర్గా మంచి చిత్రాలను ఆదరణ లభించేటట్టుగా చూడవలసిన బాధ్యత వారి పైన ఉందని, ఫిలిం బోర్డు సెన్సార్ సభ్యుడిగా ఉత్తమ గుర్తింపు పొందాలని ఆకాంక్షి స్తునట్లు పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సబ్బని రాజేందర్, బీసీఆజాది ఫెడరేషన్ అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు హుజరాబాద్ డివిజన్ మార్త రవీందర్, మండల వీరస్వామి, కుడికాల ప్రభాకర్, గాలి సమ్మయ్య, తాటిపాముల దేవేందర్, కెఆర్ భిక్షపతిలతో పాటు పలువురు పాల్గొన్నారు.





బిజెపి యువ మోర్చా పట్టణ కమిటీ ఎన్నిక...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

బిజెపి యువ మోర్చా జమ్మికుంట పట్టణ కమిటీ ఎన్నిక బీజేపీ యువ మోర్చా జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు తూర్పాటి శంకర్ ఆధ్వర్యంలో పూర్తి కమిటిని శుక్రవారం ఎన్నుకొని ప్రకటించారు. బీజేవైఎం ఉపాధ్యక్షులుగా ప్రతాప్ వినయ్, పోడేటి అనిల్, బోనగిరి ప్రణీత్, ఎండి సాధిక్ పాష. ప్రధాన కార్యదర్శిలుగా పనికారి రమేష్, పసునూరి శివ నాగరాజు, కార్యదర్శులుగా లకిడి రాజు, క్నొకటి అజయ్, పంజాల అనిల్, నిడికొండ సచిన్. కోశాధికారిగా చందా సంతోష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు హాజరై నూతనంగా ఎన్నికైన యువమోర్చా పట్టణ కమిటీని అభినందించారు. ఈ సందర్భంగా కుల కాని రాజు మాట్లాడుతూ యువ మోర్చా అధ్యక్షులు తూర్పాటి శంకర్ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ సభ్యులు పార్టీని ప్రజల్లోకి విద్యార్థుల సమస్యలపై పరిష్కారానికి ముందుండాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువ మోర్చా కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పత్తి మార్కెట్ యార్డ్ కు వరుసగా మూడు రోజులు సెలవులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డుకు మూడు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్నసదానందం ఒక ప్రకటనలో తెలిపారు. 13న శనివారము రోజున వారాంతపు మార్కెట్ యార్డు కు సెలవు.14న ఆదివారము



రోజున మార్కెట్ కు సాధారణ సెలవు.15న సోమవారము రోజున అమావాస్య సందర్భముగా మార్కెట్ కు సెలవు" ప్రకటించినట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భములను పురస్కరించుకొని శనివారము మొదలుకొని సోమవారము వరకు వరుసగా మూడు రోజుల పాటు మార్కెట్ యార్డు బందు ఉండగలదు.తిరిగి 16న మంగళవారము రోజున మార్కెట్ పున: ప్రారంభమగుననీ కావున పై విషయమును రైతు సోదరులు గమనించి తమ వ్యవసాయ ఉత్పత్తులను పైన తెలిపిన సెలవు రోజులలో తమ సరుకులను మార్కెట్ యార్డుకు తరలించవద్దని కోరారు

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామ పరిధిలోని అంబేద్కర్ కాలనీ కి చెందిన బోయిని ఎల్లమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా.. మృతురాలి కుటుంబ సభ్యులను సర్పంచ్ పోల్సాని వినోద నారాయణరావు కుమారుడు పోల్సాని వేణురావు పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి రూ5 వేల ఆర్థిక చేయూతను అందించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెబెల్లి వెంకటేష్, వార్డు సభ్యులు మాట్ల సురేష్, పుల్లూరి రాజేశ్వరిరాములు, బండారి ప్రశాంత్, కుటుంబ సభ్యులు బోయిని అంకుష్, బోయిని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
పోలీస్ హెడ్‌క్వార్టర్స్ మైదానంలో వారాంత పరేడ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పోలీసుల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ మైదానంలో అర్మ్డ్ సిబ్బందికి వారాంత పరేడ్ నిర్వహించారు. ఈ పరేడ్‌కు కమాండర్‌గా అడ్మిన్ ఆరఐ శేఖర్ వ్యవహరించారు. పరేడ్‌కు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శనను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధుల నిర్వహణకు శారీరక దారుఢ్యం అత్యంత ముఖ్యమని, ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. నిత్య విధులతో పాటు ఎన్నికల విధుల్లోనూ కష్టపడి పనిచేసిన సిబ్బందిని అభినందించారు. సుమారు 100 మంది సిబ్బంది పాల్గొని పరేడ్‌ను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. ఫిట్‌గా ఉంటేనే ఏ బాధ్యతనైనా సమర్థవంతంగా నిర్వర్తించగలమన్నారు. ఆహారపు అలవాట్లు, విశ్రాంతి, వ్యాయామం వంటి అంశాలపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం కమిషనరేట్ పరిధిలో తరచూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, త్వరలో మరో మెగా మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వివిధ వైద్య నిపుణులను



అందుబాటులోకి తీసుకువచ్చి సిబ్బందికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది పరేడ్‌లో చురుకుగా పాల్గొనడాన్ని అభినందించి, పోలీస్ యూనిఫాంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, బాధ్యతలు, అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పురుషులు, మహిళలు సమానంగా పనిచేస్తూ శాఖ ప్రతిష్ఠను పెంచాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మహిళా పోలీసుల కోసం ప్రత్యేక ప్లాటూన్ల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు. సిబ్బంది మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండటం వల్ల ఫిట్‌నెస్, పనితీరు, టర్నౌట్ మరింత మెరుగుపడుతాయని పేర్కొన్నారు. పరేడ్‌లో కొన్ని సాంకేతిక అంశాల్లో సమన్వయం మెరుగుపర్చాల్సిన అవసరం ఉన్నప్పటికీ, మొత్తం ప్రదర్శన సంతృప్తికరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ పరేడ్‌లో ఆరఐలు దామోదర్, శేఖర్, మల్లేష్, రమేష్, ఆరఎసఐలు ప్రవీణ్ కుమార్, వెంకట్, శివ, పోచలింగం తదితర అర్మ్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

వీర్లపల్లిలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పర్యటన

లక్షి ్మపురంఅభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్ నిధులతో మౌలిక వసతుల విస్తరణ
ప్రతి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష ్యం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే లక్ష ్యంగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శుక్రవారం 21వ డివిజన్ పరిధిలోని వీర్లపల్లి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీల్లో పాదయాత్ర చేపట్టి స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, కొక్కిరాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్ సదుపాయాలు తదితర సమస్యలపై ప్రజల నుంచి ఎమ్మెల్యే వివరాలు సేకరించారు. అభివృద్ధి పనులకు సంబంధించి స్థానికుల సూచనలను స్వీకరించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీర్లపల్లి, లక్షి ్మపురం ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. సింగరేణి, ఆర్ఎఫ్‌సీఎల్, ఎస్టీపీసీ సంస్థల సహకారంతో అవసరమైన నిధులను సమీకరించి మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రతి కాలనీకి మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.పట్టణ ప్రగతి ప్రణాళిక ద్వారా వార్డుల వారీగా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు మంజూరయ్యాయని, రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, పార్కులు, విద్యుత్ వ్యవస్థల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ప్రజల సహకారంతో రామగుండం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, ఆర్‌జీ2 జీఎం వెంకటయ్య, ఆర్ఎఫ్‌సీఎల్ హెచ్ఆర్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీసీఎల్ ఏఈ నారాయణతో పాటు కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ కదలాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పిలుపు
ఇటుక బట్టీలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవ సదస్సు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

బాల కార్మిక వ్యవస్థ దేశ పురోగతికి పెద్ద అవరోధమని, బడి ఈడు పిల్లలందరినీ బడిలోనే ఉంచి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని కేకేఆర్ ఇటుక బట్టీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, 14 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను హోటళ్లు, ఇళ్లు, ఇటుక బట్టీలు లేదా ఇతర వ్యాపార సంస్థలలో పనుల్లో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఆర్థిక ఇబ్బందుల నెపంతో తల్లిదండ్రులు పిల్లలను చదువుకు దూరం చేయవద్దని, విద్యా హక్కు చట్టం ద్వారా ప్రభుత్వం ఉచిత, నిర్బంధ విద్యను అందిస్తోందని గుర్తుచేశారు. చట్టాన్ని ఉల్లంఘించి బాలలను పనిలో చేర్చుకునే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. బాల్య వివాహాలు కూడా బాలకార్మిక వ్యవస్థకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం



చేశారు. పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల వారు రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం తరఫున లభించే ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు, బాల్య వివాహాలు గమనిస్తే వెంటనే ‘1098’ లేదా ‘15100’ నంబర్లకు సమాచారం అందించాలని, వివరాలు రహస్యంగా ఉంచబడుతాయని కోరారు. రాఘవపూర్ ను బాల కార్మిక రహిత గ్రామంగా మార్చేందుకు గ్రామస్తులంతా ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార కార్యదర్శి వి. భవాని, తహశీల్దార్ రాజయ్య, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రఫీ, రూరల్ ఎస్సై శ్వేత, ఇటుక బట్టీ యజమానులు, కార్మికులు పాల్గొన్నారు.



పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ సూర ప్రభుదాస్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం గ్రామంలో గ్రామ సర్పంచ్ సూర ప్రభుదాస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రభుదాస్ మాట్లాడుతూ ..ప్రైవేట్ పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని ఉచిత సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు.కాబట్టి మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ప్రజలను కోరారు.ప్రైవేటు పాఠశాలలో పిల్లలను చేర్పించి తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోవద్దని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల శ్రీనివాస్,గ్రామ పాలకవర్గం సభ్యులు,పంచాయతీ కార్యదర్శి మోహన్ రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాక్యం మహేష్,జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోతునూరి సునీత,ఉపాధ్యాయ సిబ్బంది,ఏఏపిసి చైర్ పర్సన్ ఆవుల లక్ష్మి,ఏఏపిసి సభ్యులు,అంగన్వాడీ టీచర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

అంతర్గాం, ప్రభాత వార్త :



అంతర్గాం మండలానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులు దయా రమేష్, నైతరి హరీష్ లు బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రం లోని రైతు వేదికలోమండల వ్యవసాయ అధికారి సతీష్ ఆధ్వర్యంలో రైతులు, నాయకులు రమేష్ హరీష్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని పట్టు శాలువాలతో సత్కరించారు. అనంతరం వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మాట్లాడుతూ తాము ఇక్కడ పని చేసిన కాలంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు సంక్షేమ పథకాలను రైతులకు అందేలా చూడటం తోపాటు అధిక దిగుబడుల కోసం పంటల సస్య రక్షణ కోసం కృషి చేశామని పేర్కొన్నారు. రైతులు సైతం మా సలహాలు సూచనలు పాటించి సహకరించారని తెలిపారు. తమకు విధి నిర్వహణ లో సహకరించిన రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం లో నూతనంగా ఏ ఈ ఓ లుగా విధుల్లో చేరిన యాస్మిన్, శ్రీనివాస్ తోపాటు మండలానికి చెందిన వివిధ గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ శరత్,ఆఫీస్ సబార్డినేటు రమేష్ లను ఇటీవల వేరేచోటికి బదిలీ పై వెళ్లినందున శుక్రవారం రోజున వారికి ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జూనియర్ అసిస్టెంట్ శరత్,ఆఫీస్ సబార్డినేటు రమేష్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,పంచాయితీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది,ఈ పంచాయితీ ఆపరేటర్లు,కారోబార్లు పాల్గొన్నారు.



సమిష్టి ఆలోచన... సంకల్పం... స్వప్నం

మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన

బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర

ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విశ్వాసం, అభివృద్ధి, మరియు ప్రజా సంక్షేమానికి అంకితమైన 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకుంది. ఖిసంకల్పం నుండి సిద్ధిఖి కి సాగిన ఈ అద్భుతమైన కాలంలో.. భారతదేశ అభివృద్ధి, రక్షణ, ఆర్థిక సాధికారత, అంతర్జాతీయ ప్రతిష్టల్లో అపూర్వమైన వృద్ధి చోటుచేసుకుందని బి జె పి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి లో మీడియా తో మాట్లాడారు.నేడు ప్రపంచం భారతదేశాన్ని కేవలం ఒక ప్రాంతీయ శక్తిగా మాత్రమే కాకుండా, 21వ శతాబ్దపు అత్యంత గొప్ప శక్తులలో ఒకటిగా చూస్తోంది. కాంగ్రెస్ ఇన్నేళ్లుగా రాజకీయాలను కేవలం తమ కుటుంబ



వారసత్వాన్ని కాపాడుకునే సాధనంగా చూస్తే, ప్రధాని మోదీ దాన్ని "కుటుంబం కంటే దేశమే మిన్న", "అధికారం కంటే సేవకే ప్రాధాన్యం" అనే ఒక పవిత్ర ఆశయంగా మార్చారన్నారు. ఈ మార్పు వల్ల క్షేత్రస్థాయిలో వచ్చిన ఫలితాలు ఏమిటంటే!!దేశంలో 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించబడ్డాయి, 100!! విద్యుద్దీకరణ సాధించబడింది, ఎక్స్‌ప్రెస్‌వేల నెట్‌వర్క్ ఏడు రెట్లు పెరిగింది, మరియు విమానాశ్రయాల సంఖ్య 74 నుండి 165కి చేరిందని పేర్కొన్నారు.నేటి యువత కేవలం ఖిఉద్యోగాలు వెతికేవారిగాఖి కాకుండా, ఖిఉద్యోగాలు ఇచ్చేవారిగాఖి మారుతున్నారు. 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు, 125కు పైగా యూనికార్న్‌లతో భారతదేశం కేవలం ఖిమానవ వనరులఖి దేశం నుండి ఖిఉత్పత్తి హబ్‌ఖి గా మారిందన్నారు.పేదల సంక్షేమ రంగంలో 25 కోట్ల మంది ప్రజలను పేదరిక రేఖకు ఎగువకు తీసుకురావడం జరిగింది. 4 కోట్ల శాశ్వత గృహాల నిర్మాణం, 44 కోట్లకు పైగా పౌరులకు ఆయుష్మాన్ రక్షణ కవచం, పీఎం ముద్రా యోజన కింద రూ. 40 లక్షల కోట్ల వరకు గ్యారెంటీ లేని రుణాలు అందించడం దీనికి బలమైన పునాదిగా నిలిచాయని అన్నారు.జన్ ధన్‌ఆధార్‌మొబైల్ బంధం యూపీఐ సాంకేతికత ఆధారంగా.. భారతదేశం ఇప్పుడు వార్షిక డిజిటల్ లావాదేవీలలో రూ. 314 లక్షల కోట్ల అద్భుతమైన మార్కును అందుకుంది. ప్రపంచ డిజిటల్ చెల్లింపులలో భారత్ వాటా ఏకంగా 49 శాతంగా ఉందన్నారు.నేడు భారతదేశం అంతర్గతంగా నిరంతరం బలోపేతం కావడమే కాకుండా, అంతర్జాతీయ వేదికపై ఒక సూపర్ పవర్‌గా వేగంగా అవతరించింది. ప్రధాని మోదీ 32 దేశాల నుండి అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నప్పుడు, అది సనాతన భారతీయ ఆలోచనకు మరియు 140 కోట్ల మంది దేశప్రజల కృషికి దక్కిన గౌరవంగా భావించాలి అన్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని విమర్శించే స్థాయి మీకు లేదు

కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



నియోజకవర్గ స్థాయి బి ఆర్ ఎస్ సమావేశంలో చర్చించాల్సిన అంశాలను పక్కన పెట్టి వ్యక్తిగత విషయాలను ప్రస్తావించడం వారియొక్క మానసిక పరిపక్వత స్థితిని సూచిస్తుందని కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హుజూరాబాద్ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే ఓటు వేయకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని నియోజకవర్గ ఓటర్లను బ్లాక్ మెయిల్ చేసి ఓట్లు వేయించుకున్న పాడి కౌశిక్ రెడ్డి లాంటి నాయకుల కింద పని చేసే రవీందర్ రెడ్డి ఇవాళ మేడిపల్లి సత్యంని విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల ప్రచారం లో నియోజక వర్గ సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా రెండు సార్లు గెలుపు దరి చేరకున్న నిత్యం ప్రజా క్షేత్రంలో ఉన్న నన్ను గెలిపించాలని కోరుతూ భావోద్వేగానికి గురై ఆయన మాట్లాడిన మాటలను అవహేళన చేస్తూ బీఆరెస్ పార్టీ మీటింగ్ లో ఏనుగు రవీందర్ రెడ్డి కించపరిచేలా మాట్లాడడం ఆయన కుసంస్కారానికి నిదర్శనమన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధికి, ఆయన పడుతున్న కష్టానికి కాంగ్రెస్ పార్టీ అడ్డాగా మారిపోయిందని, సుంకె రవిశంకర్ ని ఎంత లేపాలని చూసినా అది వృధా ప్రయాసగా మాత్రమే మిగులుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి చురకలు అంటించారు.

రామడుగు విద్యార్థి కి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

రామడుగు, ప్రభాతవార్త :



మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువు తున్న కడారి.రష్మిత ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 469 సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆడెపు మనోజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయ బృందం రష్మితను అభినందించారు. రష్మిత తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, రష్మితను అభినందించారు.

ఉద్యానవన పంటల సాగు పెంచడంలో కృషి చేస్తా

ఉద్యానవన అధికారి స్వాతి

చొప్పదండి,ప్రభాతవార్త:



ఉద్యానవన పంటల సాగు పెంచేందుకై చొప్పదండి, రామడుగు, గంగాధర, కరీంనగర్ రూరల్, కొత్తపెల్లి మండలాల పరిధిలోని రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని జగిత్యాల జిల్లా నుండి బదిలీపై వచ్చిన చొప్పదండి నియోజకవర్గం ఉద్యాన అధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన కందుకూరి స్వాతి పేర్కొన్నారు. ఈ మేరకు స్వాతి మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గానికి, జిల్లా ఆఫీస్ టెక్నికల్ అధికారిగా ఇన్చార్జి బాధ్యతలు కూడా స్వీకరించడం జరిగిందన్నారు. అందరికీ అందుబాటులో ఉండి రైతుల సంక్షేమం కోసం పనిచేస్తానని, వృత్తిరీత్యా రైతులు, ప్రజలు సహకరించాలని స్వాతి కోరారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి

మల్యాల/ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని శుక్రవారం వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అనిల్ కుమార్ జాదవ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.



చొప్పదండి వార్త



మధుట్ల లో బిజెపి ఆధ్వర్యంలో మనబడి మన బాధ్యత పై చర్చ

మల్యాల /ప్రభాతవార్త



భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన దిగ్విజయవంతంగా పూర్తి చేసుకొని 13వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా , పార్టీ అధిష్టానం పిలుపు మేరకు శుక్రవారం మల్యాల మండలం మధ్దుట్ల గ్రామంలో పార్టీ అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో గంగమ్మ గుడి ఆవరణలో టిఫిన్ పై చర్చ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఈనెల 13న నిర్వహించే మనబడి మన బాధ్యత పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం విజయవంతం చేయడానికి చర్చించారు , కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ శ్రవణ్,మధుట్ల గ్రామ సర్పంచ్ సంకుర్తి తిరుపతి తో పాటు బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు

ఐదవ వార్డులో వర్షాకాల ముందస్తు చర్యలు రోడ్డును బాగు చేయించిన కౌన్సిలర్

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని ఐదవ వార్డు పరిధిలోని బీసీ కాలనీ ప్రాంతంలో రోడ్డు సరిగా లేకపోవడంతో వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వార్డు పరిధిలోని ప్రజల కోరిక మేరకు ఐదవ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో శుక్రవారం యుద్ధ ప్రాతిపదికన చదును చేపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అనూష శ్యాంసుందర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షాలు తీవ్రస్థాయిలో పడితే వాటి రోడ్డులను సాధన చేయడం సాధ్యం కాదని, అటు ప్రజలు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి రోడ్డును చదును చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అనూష పేర్కొన్నారు.

నవోదయలో సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్

చొప్పదండి,ప్రభాతవార్త:

ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ జవహర్ నవోదయ విద్యాలయంలో 2026 లో అర్బన్ కేటగిరిలో చొప్పదండి నవోదయ లో సీటు సాధించిన జాతర కొండ రిషిక్ ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అభినందించారు. చిన్నతనంలోనే కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో ప్రతిభ కనబరచడం ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మరింత రాణించి ఉన్నత విజయాలు సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్, మహేందర్, శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



బీజేపీ ఓటు చోరీతో పాటు సీటు చోరీ చేస్తోంది

ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావత్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
టీపీసీసీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా తరగతులు

వేములవాడ, ప్రభాతవార్త:



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీతో పాటు సీటు చోరీకి పాల్పడుతోందని ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావత్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీ ఎల్ ఏలు) అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఓటు హక్కును కాపాడేందుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎలఏ2) ప్రత్యేక అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓట్ల చోరీతో పాటు సీట్ల చోరీకి పాల్పడుతోందని, ప్రతిపక్షాలకు చెందిన వారి ఓట్లను లక్షల్లో తొలగిస్తూ ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందని విమర్శించారు. ఒకే ఇంట్లో 45 మంది కొత్త ఓటర్లను చేర్చిన దాఖలాలు ఉన్నాయని ఆరోపించారు. బీజేపీ వారు మోదీని నెహ్రూతో పోల్చడం విడ్డూరమన్నారు. ఇందిరా గాంధీ హయాంలో దేశంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయని గుర్తు చేశారు. ఓటర్ల వివరాల నమోదు, తొలగింపుల విషయంలో బీఎలఏలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అర్హులైన వారి పేర్లు తొలగిపోకుండా, కొత్తగా అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించేలా బీఎలఏలు నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్, పీసీసీ పరిశీలకుడు గోపిశెట్టి రాఘవేందర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్ మధు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, బీఎలఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూడవ రోజు కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యుజర్వేద హవనం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం శ్రీ అభినవ విద్యా తీర్థ సదనంలో జరుగుతున్న శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యుజర్వేద హవనం 3వ రోజు శుక్రవారం కొనసా గింది. ఉదయం హోమం, కృష్ణ యజు ర్వేద పారాయణాన్ని వేద పండితులు వేద మంత్రోచ్ఛరణలతో వైభవంగా నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు, మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 7:30 వరకు హవనం, క్రమ పారాయణం జరుగుతుందని, 16వ తేదీ ఉదయం హవనం పూర్తి, మహా పూర్ణాహుతి, వేద పండితులకు సన్మానం తదితర కార్యక్రమాలు ఉంటాయని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఋగ్వేద పండితులు బ్రహ్మశ్రీ నరేంద్ర కాప్రే యజుర్వేద క్రమపారాయణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు మామిడిపల్లి వెంకటేశం, పురాణం రాము, అప్పాల కృష్ణ చంద్ర, వజ్జల శ్యాంప్రసాద్ తదితరులున్నారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

కొలనూరులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష యమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరబోయిన తిరుపతి యాదవ్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్ధిపై దృష్టి సాధించిందన్నారు. కారదానవేణి పరశురాములురూ.60 వేలు,పురం లావణ్య రూ.30 వేలు చెక్కు లను అందజేసినట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుగు చందు, దేవేందర్ యాదవ్, గణేష్, దేవయ్య, వెంకటేష్, పల్లె పరమేష్, పల్లె వినోద్, మంత్రి మహేష్, సుద్దాల బాబు,సుద్దాల చంద్రయ్యలు తదితరులు ఉన్నారు.

అతిథి ఉపాధ్యాయురాలి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో భౌతిక శాస్త్రం అతిథి ఉపాధ్యాయురాలి నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారిని కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీ లో 2026 27 విద్యా సంవత్సరంలో 6నుండి 10వ తరగతి వరకు భౌతిక శాస్త్రం బోధించడానికి అర్హత కలిగిన అభ్యర్థులు తేదీ 13 నుండి 15 సాయంత్రం 5 గం++లలోపు దరఖాస్తు ఫారములు, సంబందిత విద్యార్హతల జిరాక్స్ కాఫీలను కేజీబీవీలో అందజేయాలని పేర్కొన్నారు.

12 ఏళ్ల మోదీ సుపరిపాలనలో సరికొత్త శిఖరాలకు భారతదేశం

-బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్

వేములవాడ, ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన రంగాల్లో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 58 కోట్లకు పైగా జనధన్ ఖాతాలు తెరిచి ఆర్థిక విప్లవాన్ని తెచ్చిందని, 81 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు, కోట్లాది కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత కల్పించిందని గుర్తు చేశారు. 4 కోట్లకు పైగా ఇళ్ల నిర్మాణం, హర్ ఘర్ జల్ ద్వారా తాగునీటి సదుపాయం, పీఎంకిసాన్ ద్వారా రైతులకు అండగా నిలిచామన్నారు. భారత్ ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా, మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా ఎదిగిందన్నారు. జీఎస్‌టీ, యూపీఐ, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు మోదీ ప్రభుత్వానికే దక్కాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొంటూ.. 202627 సంవత్సరానికి ఏకంగా 5454 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ కేటాయించిందని, రాష్ట్రంలో 85 వేల కోట్లకు పైగా రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్ పీఎం మిత్ర టెక్స్టైల్ పార్క్, జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, రామగుండం ఎరువుల కర్మాగారం, బీబీనగర్ ఎయిమ్స్, సమ్మక్కసారక్క గిరిజన విశ్వవిద్యాలయం తెలంగాణకు కేంద్రం అందించిన ముఖ్యమైన కానుకలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాడి సురేందర్, కౌన్సిలర్లు మామిండ్ల అమర్ లక్ష్మీరాజం, వంగల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోషబాబు, వివేక్, విజేందర్, పరమేష్, శేఖర్ గౌడ్, జక్కుల తిరుపతి, రామచందర్, వెంకటేశ్వర రావు, మనోజ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

వైద్య చికిత్స కోసం 2 లక్షల 50 వేలు మంజూరు

చందుర్తి- ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రానికి చెందిన కొంతం అవంతిక వైద్య చికిత్స కోసం రెండు లక్షల 50 వేల ఎల్ఓసిని శుక్రవారం అంద జేసినట్లు చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ తెలిపారు, అవంతిక కీళ్ల వాతంతో బాధపడు తుండగా వైద్య చికిత్సకు ఆర్థిక స్తో మత లేక పోవడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా ఈ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసినట్లు గొట్టే ప్రభాకర్ తెలిపారు, అవంతిక వైద్య చికిత్సకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అవంతిక కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మనబడి.. మన బాధ్యత

ప్రభాత వార్త కోనరావుపేట



మనబడి మన బాధ్యత స్వచ్ఛ పాఠశాల గా తీర్చిదిద్దడం మన బాధ్యత అని బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల్ కార్ బాలాజీ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో "టిఫిన్ బైఠక్" కార్యక్ర మాన్నినిర్వహరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి నాయకత్వంలో దేశంలో విద్య, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత లభిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించేందుకు భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గత సంవత్సరం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సుమారు 20 వేల సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను సైతం తన వ్యక్తిగత వేతనం ద్వారా చెల్లించడం వారు విద్యార్థులపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని.స్వచ్ఛ పాఠశాలకార్యక్రమం ద్వారా పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్ మండల ఉపాధ్యక్షులు చింతల పరుశరాములు,మండల కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, చల్ల జితేందర్ రెడ్డి , కడర్లవికాస్,మల్లబోయిని విజయ్ గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు దుర శంకర్, చౌటపెల్లి వెంకటి, కస్తూరి రాజేందర్, మల్లేశం, అంకమోలా శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:కోనరావుపేట మండలం మలకపేట మామిడిపల్లి గ్రామాల్లోని రామాల యంలో చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకేరవి శంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం చేశారు. ఆయన వెంట గొల్లపల్లి సర్పంచ్ బొజ్జం మల్లేశం, టిఆర్ఎస్ నాయ కులు మహేందర్,గోపి తదితరులు ఉన్నారు.



ఉపముఖ్యమంత్రి భట్టి సమావేశాన్ని విజయవంతం చేయండి

ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:

సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది, మెడికల్ పరీక్షలు పూర్తి చేసుకుని నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్న దాదాపు 400 మంది అభ్యర్థులకు నియామక పత్రాల జారీతో పాటు, మెడికల్ బోర్డు అంశంపై శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శ్రీరాంపూర్ పర్యటన సందర్భంగా నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఆర్ జి త్రి ఓసీ1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ నందు శుక్రవారం ఉదయం షిఫ్ట్ కార్మికులతో ఐఎన్టియుసి నాయకులు యం.ప్రభాకర్ రెడ్డి, సయ్యద్ సలీం, చంద్రమోళి, నరేష్ కుమార్, చంద్రయ్య, జంజర్ల తిరుపతి, గంధం శ్రీనివాస్, రవికుమార్ తదితరులతో కలిసి గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ గారి కృషి ఫలితంగా సింగరేణిలో కారుణ్య నియామకాల డిపెండెంట్ ద్వారా ఉద్యోగాలు పొంది మెడికల్ పరీక్షలు పూర్తిచేసి నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్న



దాదాపు 400 మందికి నియామక పత్రాలు జారీతో పాటు మెడికల్ బోర్డు అంశంపై కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ప్రేమ్ సాగర్ రావు తదితర కోల్ బెల్ట్ శాసనసభ్యులతో శ్రీరాంపూర్ ఏరియా మంచిర్యాలలోని పద్మనాయక కల్యాణ మండపంలో నిర్వహించే భారీ బహిరంగ సమావేశంలో ప్రకటించనున్నారని తెలిపారు. ఈ సభలో 6 గ్యారంటీల అమలు, మెడికల్ బోర్డు పునఃప్రారంభం, కార్మికుల సొంతింటి కల సాకారం, పెర్క్ పై ఐటీ మాఫీ, మారుపేర్ల మార్పు తదితర పెండింగ్ అంశాలపై పరిష్కార దిశకు ఆశాభావం వ్యక్తమవుతుందని అన్నారు. కావున సభను విజయవంతం చేయడానికి సింగరేణి కార్మిక వర్గం, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరుకావాలని గడ్డం తిరుపతి యాదవ్ కోరారు.

మంత్రి శ్రీధర్ బాబు బిక్షతోనే రాజకీయాల్లో ఉన్న పుట్ట మధు

ఉనికి కోసం కుటుంబ సభ్యులను విమర్శించడం సిగ్గుచేటు

పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

మంథని ప్రభాతవార్త:

మంత్రి శ్రీధర్ బాబు పెట్టిన రాజకీయ భిక్షతోనే నేడు మాజీ ఎమ్మెల్యే పుట్టమధు రాజకీయాల్లో కొనసాగుతున్నాడని అన్నం పెట్టిన ఇంటి వాసాలు లెక్కపెట్టే విధంగా నేడు పుట్ట మధు వ్యవహరిస్తున్నాడని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, కార్యదర్శి అయిలి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాజకీయాల్లో విమర్శలు హుందాగా, ప్రజా సమస్యలు అభివృద్ధి అంశాలపై ఉండాలని, రాజకీయాలతో సంబంధం లేని మహిళలను వివాదాల్లోకి లాగడం సరికాదని వారు పేర్కొన్నారు. ఇటీవల రామగుండంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన వ్యాఖ్యలు, అదే విదంగా రాజాగృహంలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో చేసిన ఆరోపణలను ఖండించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎలాంటి నేర చరిత్ర లేని, మంచి విలువలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన నాయకుడన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.రాజ్యాంగం గురించి మాట్లాడే వారు అందులోని లౌకికవాదం, సమానత్వం వంటి విలువలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. పదేపదే వ్యక్తిగత విమర్శలకు దిగడం వల్ల రాజకీయ నాయకుల విలువే తగ్గిపోతుందని పేర్కొన్నారు. పదేపదే "మూడు ఓట్లు" అంటూ మంత్రి



శ్రీధర్‌బాబును విమర్శించడం సమంజసం కాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. "ఆ మూడు ఓట్ల వల్ల మంథని నియోజకవర్గానికి ఏమైనా నష్టం జరిగిందా? అభివృద్ధి ఆగిపోయిందా?" అని ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిని కుల ప్రస్తావనలతో విమర్శించడం తగదన్నారు. మా నాయకుడు చేసిన తప్పు ఏమిటని బ్రాహ్మణ కులంలో జన్మించడం తప్ప అని వారు ప్రశ్నించిన వారు, అన్ని కులాలు, మతాలు, వర్గాలను కలుపుకుని ముందుకు సాగే విశాల హృదయం కలిగిన వ్యక్తి శ్రీధర్‌బాబు అని కొనియాడారు.ఈ సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేష్,డివిజన్ ఉపాధ్యక్షులు మంథని సమ్మయ్య, మల్లెపల్లి సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ, మాజీ సర్పంచులు చంద్రు రాయమలు మంథని కరుణ కృష్ణ, జిల్లా కార్యదర్శి గోటికారి కిషన్,కాంగ్రెస్ నాయకులు నాగుల రాజయ్య, తోట పోశయ్య, పంతంగి లక్ష్మ ణ్, మాజీ ఎంపిటిల పోరం అధ్యక్షులు ఉదరి శంకర్, ఎరుకల మధు, దోరగొర్ల శ్రీనివాస్, ఆరేల్లికిరణ్ గౌడ్, బీసీ సెల్ మంథని టౌన్ ప్రధాన కార్యదర్శి కందుకూరి రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు

ఓసీపీ 2 ఈపీ ఆపరేటర్ల ఏ గ్రేడ్ పదోన్నతులు కల్పించాలని వినతి

రామగిరి ప్రభాతవార్త:



తమకు ఏ గ్రేడ్ పదోన్నతులు కల్పించడంతో పాటు బకాయి ఉన్న ఇంక్రిమెంట్లను వెంటనే చెల్లించాలని కోరుతూ ఆర్జీ-3 డీవిజన్ ఓపెన్‌కాస్ట్ 2 ప్రాజెక్ట్ (ఓసీపీ) ఈపీ ఆపరేటర్లు శుక్రవారం ప్రాజెక్ట్ అధికారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆపరేటర్లు మాట్లాడుతూ, తాము ఎన్నో సంవత్సరాలుగా సంస్థలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ అర్హతలు, సేవా కాలానికి అనుగుణంగా రావాల్సిన ఏ గ్రేడ్ పదోన్నతులు ఇప్పటికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతుల విషయంలో జరుగుతున్న జాప్యం కారణంగా ఉద్యోగుల ఆర్థిక, సేవా ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.అలాగే గత కాలానికి సంబంధించిన ఇంక్రిమెంట్లు బకాయిగా ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు.

మంథని నూతన సీఐగా బుద్దే స్వామి

ఉత్తర్వులు జారీచేసిన ఐజిపి

మంథని ప్రభాతవార్త:



మంథని నూతన సీఐగా బుద్దే స్వామి నియామకమ య్యారు.మల్టీ జోన్ వన్ పరిధిలో పనిచేస్తున్న 8 మంది ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆసిఫాబాద్ సిసిఎస్ లో పనిచేస్తున్న బుద్దే స్వామిని మంథని సర్కిల్ కు బదిలీ చేయగామంథనిలో పనిచేస్తున్న బి.రాజు ను ఐజిపి కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నాలుగవ వార్డు సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్



మంథని ప్రభాతవార్త: మంథని మున్సిపల్ పరిధిలోని నాలుగవ వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసు కున్నారు. వార్డు పరిధిలోని డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని అదేవిధంగా తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రాబోయే వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వార్డు ప్రజలు కలుషిత నీటిని సేవించకుండా రక్షిత మంచినీటి మాత్రమే సేవించాలని సూచించారు. అదేవిధంగా ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధులకు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్డు పరిధిలోని ప్రజలు సమస్యల పరిష్కారం కోసం తమను సంప్రదించాలని సూచించారు.

మంథని వార్త

లగిశెట్టి స్పందన కుటుంబానికి అండగా నిలిచిన పెరిక (పురగిరి క్షత్రియ) సంఘం

-రూ.1.50లక్షల విరాళం అందజేత

-కుటుంబానికి ధైర్యం చెప్పిన సంఘం నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త:



అమెరికాలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలో ఉన్న లగిశెట్టి స్పందన కుటుంబానికి పెరిక (పురగిరి క్షతియ) సంఘం అండగా నిలిచింది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని నాగార్జున కాలనీ నివాసముంటున్న లగిశెట్టి స్పందన తల్లిదండ్రులు లగిశెట్టి శ్రీనివాస్ సునీత దంపతులను పెరిక (పురగిరి క్షతియ) సంఘం నాయకులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు సేకరించిన రూ.1.50లక్షల రూపాి!!యను ఆర్థిక సహాయంగా పెరిక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అందజేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో మే 31న ప్రమాదశాత్తు మెట్రో స్టేషన్ పై భాగం 25 అడుగుల ఎత్తు నుంచి కింద పడి తీవ్ర గాయాల పాలై కోమాలో ఉన్న లగిశెట్టి స్పందనకు పెరిక సంఘం తరుపున అండగా నిలుస్తున్నామని, ఆధైర్యపడవద్దన్నారు. స్పందన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. దాతలు ముందుకు వచ్చి స్పందన కుటుంబానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దుండె మల్లేష్, మాజీ ఎంపీపీ కందుల పోశం, పెరిక సంఘం స్టేట్ మాజీ ఉపాధ్యక్షులు లగిశెట్టి చంద్రమోళి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బొడ్డు శంకరయ్య, రామగుండం కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ మార్త రాజేశం, ముత్తారం మండల పెరిక సంఘం అధ్యక్షుడు అక్కల నారాయణ, పెరిక సంఘం నాయకులు కందుల శంకరయ్య, నరెడ్ల సదానందం, సుద్దపల్లి రమేష్, అంజన్న, ఉగ్గె కుమార్, చీదర్ల రాజన్న, పేరం రమేష్, సత్తయ్య తదితరులున్నారు.

ఓపెన్ జిమ్ సమస్యలు పరిష్కరిస్తాం

-మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త: మంథని పట్టణంలోని బొక్కల వాగు కట్ట పైన ఓపెన్ జిమ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఓపెన్ జిమ్ అధ్యక్షుడు వేణు, ప్రధాన కార్యదర్శి మాచిడి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ను కలిసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బొక్కల వాగు కట్ట పైన ఉన్న ఓపెన్ జిమ్ సభ్యుల కోరిక మేరకు వాకింగ్ ట్రాక్ తో పాటు కానుగ చెట్లు తొలగింపు తో పాటు వారికి అవసరమైన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తాము కోరిన వెంటనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన మున్సిపల్ చైర్మన్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.



గంజాయి, మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతాం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

కోటి రూపాయల విలువైన గంజాయి దహనం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన 53 కేసుల్లో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ నిషేధిత 200.465 కిలోల గంజాయిని ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కోర్టు అనుమతితో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ న్యాయాధికారుల సమక్షంలో కేసు ప్రాపర్టీ నుంచి ఎఫ్ఎస్ఎల్ పరీక్షల కోసం నమూనాలు సేకరించి, మిగిలిన గంజాయిని కమిషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ కరీంనగర్ జిల్లా, మానకొండూర్ మండలం, ఈదులగట్టెపల్లి గ్రామంలోని వెంకటరమణ ఇన్సినిరేటర్స్‌లో దహనం చేసినట్లు తెలిపారు. మొత్తం 53 కేసులకు సంబంధించిన 200.465 కిలోల ఎండు గంజాయితో పాటు 34 గంజాయి మొక్కలను ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ధ్వంసం చేసిన గంజాయి, గంజాయి మొక్కల మొత్తం విలువ 10023250 రూపాయలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనపై అత్యంత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. కొంతమంది అక్రమార్జన కోసం గంజాయి సాగు, సరఫరా, రవాణా, విక్రయాలు నిర్వహిస్తూ యువతను మత్తుకు బానిసలుగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ డ్రగ్ కంట్రోల్ టీమ్స్, నార్కోటిక్ విభాగం సిబ్బంది ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా



గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయించినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించే లేదా సేవించే వారి వివరాలను పోలీసులకు అందిస్తే సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇకపై గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై వాటిని సేవించే వారిపైనా చట్టపరమైన కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, జైపూర్ ఏసీపీ ఎ.వెంకటేశ్వర్లు, సీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ బాబురావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సర్పంచ్‌ల ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

బదిలీపై పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయానికి వెళ్తున్న అంతర్గాం మండల తహసీల్దార్ తూము రవీందర్ పటేల్‌ను మండలంలోని సర్పంచ్‌లు ఘనంగా సన్మానించారు. శుక్రవారం అంతర్గాం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ, తూము రవీందర్ పటేల్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలను సమర్థంగా అందించారని



కొనియాడారు. ఆయన కొత్త బాధ్యతల్లోనూ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.తూము రవీందర్ పటేల్ ప్రస్తుతం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా, రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆయన పెద్దపల్లి జిల్లా ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు గాదె స్రవంతి-సుధాకర్, గుంట బాపు, అంగోతు రవి, జాడి లోకేష్, గద్దల విమల-రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదిగ మాతృ శక్తి జిల్లాల అధ్యక్షుల నియామకం

రాష్ట్ర అధ్యక్షురాలు మద్దెల భవాని ప్రకటన

మంచిర్యాల అధ్యక్షురాలిగా తగరం రజిత..

హన్మకొండకు మిట్టపెల్లి రాధిక



పెద్దపల్లి, ప్రభాతవార్త: మాదిగ మాతృ శక్తి (మాదిగ శక్తి అనుబంధం) మంచిర్యాల, హన్మకొండ జిల్లాలకు నూతన అధ్యక్షురాళ్లను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మద్దెల భవాని ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆమె మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో.. మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలిగా తగరం రజితను, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలిగా మిట్టపెల్లి రాధికను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాళ్ల అన్ని వర్గాల, అన్ని మతాల ప్రజలతో మమేకమవుతూ ఎవరి హక్కులకు భంగం కలగకుండా అందరి హక్కులను కాపాడాలని సూచించారు. ముఖ్యంగా అసంఘటిత రంగాలలో ఉన్నటువంటి మహిళలను మాదిగ శక్తి సుస్థిర లక్ష్యాలకు అనుగుణంగా రాజ్యాధికారం వైపు నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయి నుండి మాదిగ మాతృ శక్తి కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయవలసిన పూర్తి బాధ్యత వీరి పైన ఉందని స్పష్టం చేశారు. ఈ నియామకాల పట్ల సంఘం శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

పల్లగుట్టను కబ్జాదారుల నుండి కాపాడుకుందాం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

నామాపూర్ గూడూరు గ్రామాల మధ్య వున్న పల్లగుట్టనీ కబ్జాదారుల చెర నుండి విముక్తి చెయాలని బీజేపీ నాయకులు అంజగౌడ్ ఆధ్వర్యములో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 410 సర్వే నెంబర్ లో వున్న 116 ఎకరాల భూమికి 50 ఎకరాల భూమిని ఎస్సీ,ఎస్టీల కు ఇవ్వగా,మిగతా భూమి కబ్జారాయుళ్ళ ఆధీనములో వుందని,వెంటనే అధికారులు ఈ భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.లేని యెడల ఈ నిరసన కార్యక్రమాన్ని ఇదే విధముగా కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు,సంతోష్ రెడ్డి,నరసింహ రెడ్డి,శీలం రాజు,చాకలి రమేష్,శీలం స్వామి,చిటినేని శ్రీనివాస్ రావు,లు తదితరులు పాల్గొన్నారు.



కన్నతల్లిపై దాడి చేసిన కొడుకుకు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:ఆస్తి పంపకాల వివాదంలో కన్నతల్లిపైనే క్రరతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష,2,000 రూపాయల జరిమానా విధిస్తూ జగిత్యాల కోర్టు న్యాయమూర్తి లావణ్య శుక్రవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతర్గాం గ్రామానికి చెందిన సుద్దాల రాజయ్య 42 అనే వ్యక్తికి,అతని తల్లి లచ్చవ్వకు మధ్య కొంతకాలంగా భూమి పంపకాల విషయంలో గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో 2022 మార్చి 6వ తేదీన "తనకు భూమిని సమానంగా ఇవ్వడం లేదు"అనే ఆగ్రహంతో రాజయ్య తన తల్లిపై దాడికి తెగబడ్డాడు.లచ్చవ్వను కిందకు నెట్టేసి,క్రరతో విచక్షణారహితంగా కొట్టడంతో ఆమె కుడిచేతికి తీవ్ర గాయాలయ్యాయి.బాధిత తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు క్రైమ్ నంబర్ 60/2022 కింద కేసు నమోదు చేశారు.అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఈ కేసుపై నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపి,నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో చార్జ్ షీట్ దాఖలు చేశారు.న్యాయస్థానంలో ప్రభుత్వ తరఫున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ నిందితుడి నేరాన్ని నిరూపించే బలమైన సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు.ఈ నేపథ్యంలో కేసు పూర్వాపరాలను,సాక్ష్యాధారాలను,ఉభయ పక్షాల వాంగ్మూలాలను క్షుణ్ణంగా పరిశీలించిన న్యాయమూర్తి లావణ్య నిందితుడు సుద్దాల రాజయ్యను ఐపీసీ సెక్షన్ 326 కింద దోషిగా నిర్ధారించారు.కన్నతల్లిపైనే ఈ దారుణానికి ఒడిగట్టినందుకు గాను నిందితుడికి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు,2,000 రూపాయల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పును వెలువరించింది.

ధర్మపురి వార్త

యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త.



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమధర్మరాజు దేవాలయంలో అర్చకులు, వేద పండితులు శుక్రవారం అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి పురుష సూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం నిర్వహించిన అనంతరం ఆయుష్య హోమంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి హారతి మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ యమధర్మరాజు దేవాలయం తో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

కురిసిన వాన చల్లబడిన వాతావరణం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత కొన్ని రోజులుగా తీవ్ర ఉక్కపోత, ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రంగా ఉండగా, సాయంత్రం ఆకాశం మేఘావృతమై ఈదురుగాలులు వీయడంతో పలుచోట్ల వర్షం కురిసింది. వర్షం కారణంగా రహదారులపై నీరు నిలిచింది. రైతులు కూడా ఈ వర్షం పంటలకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆకస్మాత్తుగా వాతావరణం మారడంతో ప్రజలు చల్లని వాతావరణాన్ని ఆస్వాదించారు.ఈదురుగాలులతో కూడిననవర్షం పడటంతో అక్కడక్కడ చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి మండల కేంద్రం తో పాటు మండ్లల లోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.1,21,111 విరాళం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఆలయ రిటైర్డు ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్ అరుణ దంపతులు రూ.1,21,111 లను విరాళంగా అందజేశారు. ఈ మేరకు విరాళాన్ని ఆలయ ఈఓ ఎల్.రమాదేవికి శుక్రవారం అందజేశారు. ఆలయయ అభివృద్ధి, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పన, దేవస్థాన సేవా కార్యక్రమాల విస్తరణకు తమవంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈఓ మాట్లాడుతున్న భక్తుల సహకారం, దాతల ఉదారతతో రాజన్న ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువుల వాడకంలోనే అధిక దిగుబడి

ప్రభాతవార్త కోనరావుపేట

సేంద్రీయ ఎరువులు వాడకంలోనే అధిక దిగుబడి పొందవచ్చుని మండలఉత్పత్తిదారుల సేవ సమితి సొసైటీ చైర్మన్ పురుషోత్తం రావు అన్నారు శుక్రవారం కోనరావుపేట మండల పత్తిదారులసొసైటీఅధ్వర్యంలో విశ్వఆగ్రోటెక్ వారిన్యూట్రీషను ల్లసేంద్రీయఎరువులు వాడకం గురించి రైతులకుఅవగాహన సదస్సు నిర్వహించరు ఈసందర్భంగా మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల సంఘం ను మండలంలోని అన్ని గ్రామాల రైతులు సద్వినియోగంచేసుకోవాలని సేంద్రీయ ఎరువులు వాడకం వలన అధిక దిగుబడితోపాటు పంట నష్టంవాటిల్లదని అన్నారు ఈ కార్యక్రమంలో కోనరావుపేట సర్పంచ్ కాశీరాం ,సొసైటీ డైరెక్టర్లు జినుక వెంకటీ, నేరెళ్ళ లింబయ్య, ధర్మపురి సభ్యులు:మోహన్, లింబయ్య శంకర్ రాంరెడ్డి , రమేష్,సుధాకర్ రైతులు పాల్గొన్నారు

సద్ది తెచ్చుకుని బడి బాటలో బండి సంజయ్

- టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి
- చిగురుమామిడి రేకొండ స్కూల్ క్లీన్‌పై చర్చించిన బండి సంజయ్
- రాజకీయాలకు అతీతంగా స్కూల్‌ను క్లీన్ చేయాలని కోరిన మంత్రి
- ఎంపీ అయ్యాక సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడి
- నేడు పాఠశాలను క్లీన్ చేసేందుకు సిద్ధమైన కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :





కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ ఉన్నత పాఠశాలను శుక్రవారం రోజు సందర్శించారు. "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి పాఠశాల ఆవరణలో "టిఫిన్ బైఠక్" నిర్వహించారు. అక్కడికి వచ్చిన గ్రామస్తులు, కార్యకర్తలంతా తమ వెంట సద్ది తెచ్చుకుని రాగా బండి సంజయ్ సైతం స్వయంగా ఇంటి నుండి తెచ్చుకున్న టిఫిన్ క్యారియన్ ఓపెన్ చేసి వారితో కలిసి అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా రేకొండ స్కూల్ తరగతులను శుభ్రం చేసే అంశంపై చర్చించారు. పేదల చదువుల నిలయమైన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూ శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని చెప్పారు. అందులో భాగంగా మోదీ పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరారు. ఈనెల 16న ప్రతి గ్రామంలో పిల్లలంతా బడిలో చేరాలంటూ ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎంపీ అయ్యాక తాను సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడించారు. ఈ సందర్భంగా స్కూల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు డైనింగ్ సౌకర్యం లేదని, పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల సమస్య ఉందని ఈ సందర్భంగా టీచర్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల డైనింగ్ కోసం రూ 5 లక్షల సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అట్లాగే ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి, కుల సంఘాల భవన నిర్మాణానికి రూ 20 లక్షల సాయం చేస్తానని తెలిపారు. తొలి విడతగా రూ10 లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం స్కూల్ లోని తరగతి గదులతోపాటు డైనింగ్ హాలును కూడా సందర్శించారు. స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. టెన్త్ అత్యధిక మార్కులు సాధించిన రేకొండ స్కూల్ విద్యార్థులను అభినందించడంతోపాటు వారితో కలిసి ఫోటో దిగారు. ఈసారి కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థుందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటించారు. మోదీ పాలనా విజయాల బుక్ లెట్లను ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కు అందించారు. మోదీ 12 ఏళ్ల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు పోలోజు సంతోష్, రేకొండ గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఉపసర్పంచ్, పాలక వర్గం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో 335 కారుణ్య నియామక పత్రాల పంపిణీ నేడు

- మంచిర్యాలలో ఘనంగా కార్యక్రమం
- త్వరలో మెడికల్ బోర్డు పునఃప్రారంభం
- వారసుల వయోపరిమితి 40 ఏళ్లకు పెంపు
- పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు



గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి కార్మిక కుటుంబాలకు ఊరటనిచ్చే కీలక నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కార్మికుల వారసులకు 335 నియామక పత్రాలను శనివారం మంచిర్యాలలో పంపిణీ చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా దీర్ఘకాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అనేక కుటుంబాలకు ఉపశమనం కలగనుంది.సింగరేణి సంస్థలో కార్మికుల మరణం లేదా అనారోగ్య కారణాల వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితుల్లో కారుణ్య నియామకాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సంయుక్తంగా అర్హులైన వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు వేగవంతం చేశాయి. ఇప్పటికే ఎంపికైన 335 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కార్మిక కుటుంబాల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సింగరేణి కార్మికులు సంస్థ అభివృద్ధికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పించే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.గత మార్చి నెల నుంచి నిలిచిపోయిన డిపెండెంట్, కారుణ్య నియామకాల మెడికల్ బోర్డు ప్రక్రియను కూడా త్వరలో పునఃప్రారం భించనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మెడికల్ బోర్డు నిర్వహణలో గతంలో వచ్చిన ఫిర్యా దులు, వివాదాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఎలాంటి అక్రమాలు, మధ్యవర్తుల జోక్యం, అవకతవకలకు తావులేకుండా పూర్తిగా నిష్పాక్షికంగా మెడికల్ బోర్డు నిర్వహించాలని ఆదేశించినట్లు చెప్పారు.నిజమైన అర్హులైన కార్మిక కుటుంబాల వారసులకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటు న్నామని, కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మెడికల్ బోర్డు ప్రక్రియ పునఃప్రారంభం వల్ల చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక దరఖాస్తులకు పరిష్కారం లభించే అవకాశం ఉందని కార్మిక వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారసులకు మరో ముఖ్యమైన ఊరటగా వయోపరిమితి పెంపు నిర్ణయం నిలిచింది. ఇప్పటివరకు 35 ఏళ్లుగా ఉన్న గరిష్ఠ వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయంతో వయోపరిమితి కారణంగా ఉద్యోగ అవకాశాలను కోల్పోయే పరిస్థితిలో ఉన్న వందలాది మంది డిపెండెంట్లకు అవకాశం లభించనుంది. కార్మిక సంఘాలు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి.అదేవిధంగా సింగరేణిలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పేర్ల మార్పిడి సమస్యపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ అంశానికి సంబంధించిన చట్టపరమైన అంశాలను పరిశీలిస్తూ న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి అనుకూలమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.సింగరేణి ప్రాంతాల్లో కార్మిక కుటుంబాల సంక్షేమం, ఉద్యోగ భద్రత, వారసుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని భట్టి విక్రమార్క తెలిపారు. కారుణ్య నియామకాలు, మెడికల్ బోర్డు పునఃప్రారంభం, వయోపరిమితి పెంపు, పేర్ల మార్పిడి సమస్యల పరిష్కారం వంటి చర్యలు కార్మిక కుటుంబాలకు మేలు చేసే దిశగా కీలకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. శనివారం జరగనున్న నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం సింగరేణి కార్మిక కుటుంబాల్లో కొత్త ఆశలు నింపనుంది.

కోటపై నుంచి జారిన ప్రాణం...!

-టెక్నీషియన్ మృతి





కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ లోని పద్మనగర్‌లో ఉన్న కోట ఇన్‌స్టిట్యూట్ భవనంలో పనిచేస్తుండగా ఏసీ టెక్నీషియన్ ప్రమాదవశాత్తు నాలుగో అంతస్తు నుంచి కిందపడి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.మృతుడిని జేరిపోతుల అజయ్‌గా(23) గుర్తించారు.మృతుడు అజయ్ కాచాపూర్ గ్రామం,కోహెడ మండలం,సిద్దిపేట జిల్లా వాసి. అతనికి ఒక చెల్లి, తల్లిదండ్రులు ఉన్నట్లు సమాచారం..కుటుంబ సభ్యులు,బంధువుల కథనం మేరకు..శుక్రవారంఏసీ రిపేర్ పనుల నిమిత్తం అజయ్ కోట ఇన్‌స్టిట్యూట్ భవనంపైకి వెళ్లారు. భవనం నాలుగో అంతస్తులో ఏసీ ఫిట్టింగ్ పనులు చేస్తుండగా, ఒక్కసారిగా కిందపడి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ఏసీ ఫిట్టింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఎవరూ గమనించకుండానే, అప్రమత్తంగా లేకుండా పవర్ ఆన్ చేయడం వల్లే అజయ్ విద్యుత్ షాక్‌కు గురై బిల్డింగ్ పై నుంచి కిందపడిపోయాడని వారు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం నిరక్ష్యం వల్లే ఈ మరణం సంభవించిందని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే మరణానికి గల పూర్తి కారణాలు, ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని పోలీసులు తెలిపారు..ఈ విషయంపై వివరణ కోరేందుకు కోట యాజమాన్యంను ఫోన్ లో సంప్రదించే ప్రయత్నం చేయగా స్పందించలేదు..

సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్

-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

-హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్ సిబ్బందితో సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీస్ సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం రామగుండం కమిషనరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్ సిబ్బంది, అధికారుల కోసం దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వారి వృత్తిపరమైన అనుభవాలు, సమస్యలు, వినతులను ఒక్కొక్కరిగా ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మనమందరం ఒక కుటుంబమని, సమన్వయంతో, క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించడం ద్వారా రామగుండం కమిషనరేట్‌కు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచి ప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అధికారులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి విధుల్లో నిరక్ష్యం వహించినా, పోలీస్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రవర్తించినా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖ, యూనిఫామ్‌పై గౌరవం ఉంటే చట్టవ్యతిరేక పనుల వైపు ఆలోచనలు రావని పేర్కొన్నారు. సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులు, పిల్లలతో సమయం గడపాలని, వ్యక్తిగత కారణాలతో ఏర్పడే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని తెలిపారు. ప్రతి శనివారం కమిషనరేట్‌లో పోలీస్ సిబ్బందిని కలుస్తామని, ఏదైనా సమస్యను దర్బార్‌లో చెప్పేందుకు ఇబ్బందిగా అనిపిస్తే కార్యాలయానికి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కె.శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఆరఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, సంపత్, ఆర్ ఎస్ ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



చిట్‌ఫండ్ కంపెనీలపై ఫిర్యాదు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

జిల్లాలోని కొన్ని చిట్‌ఫండ్ సంస్థలు అమలు పిటిషన్ల (ఈపీ) వ్యవహారంలో చట్టబద్ధమైన విధానాలను పాటించడం లేదని ఆరోపిస్తూ న్యాయవాది ఎ.వి. రమణ జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. ముఖ్యంగా కపిల్ చిట్ ఫండ్స్, మార్గదర్శి చిట్ ఫండ్స్ తదితర సంస్థలు చందాదారులు, షూరిటీలకు సరైన విధంగా నోటీసులు అందజేయకుండానే కోర్టుల నుంచి ఈపీ ఆదేశాలు, వారెంట్లు పొందుతున్నట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. నోటీసుల సక్రమ సర్వీస్ లేకుండా చేపడుతున్న చర్యలు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని, దీంతో అమాయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులకు తమ వాదనలు వినిపించే అవకాశం కల్పించకుండా బలవంతపు చర్యలు తీసుకోవడం న్యాయ ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో చిట్‌ఫండ్ కంపెనీలు దాఖలు చేస్తున్న అమలు పిటిషన్లలో నోటీసుల జారీ, సర్వీస్ విధానం, వారెంట్ల జారీ ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి, చట్టబద్ధమైన విధానాలు కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కోరినట్లు తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణ, సహజ న్యాయ సూత్రాల పరిరక్షణతో పాటు న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని బలోపేతం చేయడమే తన ఫిర్యాదు ప్రధాన ఉద్దేశమని రమణ పేర్కొన్నారు.



రక్తదానం చేసే తత్వాన్ని అలవరచుకోవాలి

రక్తదాన శిబిరం విజయవంతం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :

అత్యవసర పరిస్థితులు, శస్త్రచికిత్సలు, ప్రాణరక్షక చికిత్సల కోసం సురక్షి తమైన రక్తం లభ్యతను కొనసాగించడం కోసం క్రమం తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేసే తత్వాన్ని ప్రతి వ్యక్తి అలవరచుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.తఖియుద్దీన్ ఖాన్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జి.వీరారెడ్డి



సూచించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికోస్ బ్లడ్ డోనర్ క్లబ్ సంయుక్తంగా శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. డా.తఖియుద్దీన్ ఖాన్ స్వయంగా రక్తదానం చేసారు. మొత్తం 34 యూనిట్ల రక్తం సేకరించబడగా, దాతలలో ఆరుగురు మహిళలు ఉన్నారని వారు తెలిపారు. సేకరించిన రక్తం బ్లడ్ బ్యాంక్ నిల్వలను పెంచడానికి, రక్తమార్పిడి సేవలు అవసరమైన రోగులకు సహాయపడటానికి ఉపయోగపడుతుందన్నారు. శిబిరాన్ని విజయవంతం చేయడంలో సహకారం, తోడ్పాటు అందించిన దాతలు, వాలంటీర్లు, అధ్యాపక బృందం, విద్యార్థులు, ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృంద సభ్యులు డా.రవి ప్రవీణ్ రెడ్డి, డా.జె.సురేష్, డా.భావేష్ తదితరులు పాల్గొని, స్వయంగా రక్తదానం

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కనకం కుమార్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని గట్టుదుద్దెననపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా



కార్యదర్శి కనకం కుమార్ జన్మదిన వేడుకలను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కనకం కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపించే పట్టారు. ఈ కార్యక్రమంలో ఆకల నర్సింగరావు,పాండ్రాల కనక రాజేశం,బీరం మల్లేశం,నాగపూర్ శ్రీనివాస్,పరమేష్,మ్యాదరి సదానందం, మేదరి తిరుపతి,గుర్రంకల మహేష్,పాండ్రాల శీను,వెన్నం మహేష్, కిన్నర శ్రీనివాస్,మడ్డి నగేష్, పెంచల శ్రీనివాస్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్..

మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆదేశానుసారం శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రం లో టిఫిన్ బైఠక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు సంపెల్లి సంపత్ రావ్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ నిర్వహించనున్న స్వచ్ పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కల్పించడం సమాజం యొక్క బాధ్యత అని అన్నారు. స్థానిక ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి, పాఠశాలల పరిశుభ్రత మరియు అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. సమాజంలోని ప్రతి వ్యక్తి పాఠశాలల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తే భావితరాలకు మెరుగైన విద్యా వాతావరణం అందించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, ఇంగ్లే ప్రభాకర్, కంకణాల సురేందర్ రెడ్డి, తాళ్ల లావణ్య, సామ కర్ణాకర్ రెడ్డి, చింతల ఐలయ్య, అసాల సుధాకర్, మురహరి గోపాల్, రావుల విజయ్ బాబు, మట్ట పవన్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, చదువు సాయిరెడ్డి, జంగం సమ్మయ్య, ఇంగ్లే రమేష్, జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి, కమ్మగోని అజయ్, చెవుల దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సర్పంచ్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో జెడ్ .పి .హెచ్. ఎస్. పాఠశాల ఉపాధ్యాయ బృందం శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని సర్పంచ్ కె. మధుసూదన్ ఆధ్వర్యంలో



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం మెరుగైన విద్య తో పాటు పౌష్టికాహారా న్ని ,గుడ్లు, రాగిజావ, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేస్తున్నారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా కరాటే శిక్షణను ఇంకా నాణ్యమైన విద్య బోధన ఐ. ఎఫ్. బి. ప్యానెల్ బోర్డు సహాయంతో కంప్యూటర్ విద్యను మొదలైన అన్నింటిని ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారని పేర్కొన్నారు. బడి బాటలో భాగం కోరపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని సర్పంచ్ మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులను పి. రాజయ్య, పెండెం శ్రీనివాస్, కుమారస్వామి, విజేందర్ రెడ్డి, క్రాఫ్ట్ టీచర్ శ్రీమాన్, సి .ఆర్ .పి .గుర్రప్పలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే లక్ష్యం:

బీజేపీ మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్

ప్రభాతవార్త.కమలాపూర్:

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఈ నెల 13న 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం భీంపల్లి గ్రామంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కమలాపూర్ మండల ఇన్‌ఛార్జ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, నేడు కమలాపూర్ మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. నేటి ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, రాబోయే తరాలకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ఇవి కీలకమని తెలిపారు.అదేవిధంగా ఈ నెల 16న మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటిని సందర్శించాలని సూచించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేసి, ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యాన్ని గుర్తించి పిల్లలను అక్కడ చేర్పిస్తే మన ఊరి 'మన బడి'ని మనమే కాపాడుకున్న వాళ్లమవుతామని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు భూపతి ప్రవీణ్, ఎగ్గోజు శ్రీనివాస్, సముద్రాల మొగిలి, మాజీ సర్పంచ్ రాంపురం రమేష్, మహారాజు జగన్నాథం, తోట శ్రీకాంత్, తోట రాంప్రసాద్, కురుమళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ జయించాలంటే మనోధైర్యమే కీలకం

డాక్టర్ రామకృష్ణ ప్రసాద్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

క్యాన్సర్ మహమ్మారిని జయించడంలో వైద్యంతో పాటు రోగికి ఉండే మనోధైర్యమే అత్యంత కీలకమైన ఆయుధమని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ప్రముఖ ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.శుక్రవారం కరీంనగర్‌లో యశోద ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు.సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి రేడియేషన్ ఆంకాలజీ విభాగంలో అత్యంత ఆధునికమైన హైపర్‌సైట్ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చామన్నారు.. భారతదేశంలో మరెక్కడా లేని ఈ అత్యాధునిక సాంకేతికత, కేవలం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులో ఉందని స్పష్టం చేశారు.ఈ టెక్నాలజీతో క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతాన్ని ఖచ్చితంగా గుర్తించి, కేవలం ఆ భాగాలకు మాత్రమే రేడియేషన్ అందిస్తారనీ తెలిపారు..చికిత్స సమయంలో చుట్టుపక్కల ఉండే ఆరోగ్యకరమైన కణజాలాలపై ప్రభావం చాలా తక్కువగా ఉంటుందన్నారు. దుష్ప్రభావాలు గణనీయంగా తగ్గుతాయన్నారు.క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే సంపూర్ణంగా నయం చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు.ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇప్పటికే అనేక మంది రోగులకు విజయవంతంగా చికిత్స అందించి, వారిని కోలుకునేలా చేశామని తెలిపారు. క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యశోద ఆసుపత్రి ప్రత్యేక సదస్సులను నిర్వహిస్తోందన్నారు.కరీంనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి ప్రతినిధులు శ్రీకాంత్, మహేందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





ప్రత్యేక ఆర్డినేన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు

టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

-తపస్ జిల్లాఅధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు,
ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్
జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ఎం ఎన్ సీ టీ ఇ నిబంధనలకు అనుగుణంగా 2025 1,సెప్టెంబర్ లో సుప్రీం కోర్ట్ తీర్పు వెలువడింది . దీనితో ఆందోళన చెందిన సర్వీస్ ఉపాధ్యాయులు 65 రివ్యూ పిటిషన్ వేశారు నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ ఆ రివ్యూలను కొట్టివేస్తూ 2028 ఆగష్టు 31 లోపు ఇన్ సర్వీస్ టీచర్స్ కు చివరి అవకాశంగా తీర్పు ఇచ్చినది. దీని ప్రకారం సర్వీస్ రిమూవ్ చేసే అవకాశం ఉంది.తెలంగాణ లో 30000 మంది ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావాల్సిన అవసరం ఉంది.ఇటీవల ప్రత్యేకంగా 2సార్లు టెట్ నిర్వహణ చేస్తామనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కాస్త ఊరట మాత్రమే.విద్యా హక్కు చట్టం అమలు ద్వారా టెట్ అంశం ప్రస్తావన జరిగింది.ఏప్రిల్ 1,2010 పూర్వం న్యాయ బద్ధంగా నోటిఫికేషన్ వచ్చి నియామకం అయిన ఉపాధ్యాయులకు ఆనాడు టెట్ అవసరం లేదు స్పష్టంగా పేర్కొనడం జరిగింది .తర్వాత డి స్ సి నోటిఫికేషన్ లో టెట్ అర్హత ఆధారంగానే నియామకాలు జరుగుతున్నాయి.ఏప్రిల్ 1,2010 ర్ టి సి రూల్స్ అనుగుణంగా ఎన్ సీ టీ ఇ టెట్ నిబంధనలు చేర్చింది. ఈ నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది.ఇది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అన్యాయం కల్గిస్తుంది.గత 30 సంవత్సరాలనుండి ఉపాధ్యాయులు ఎంపిక చేసుకున్న విషయం లో భోదిస్తున్నారు.టెట్ లో మాత్రం అన్ని విషయాలు కలిపి పరీక్షలు పెట్టడం జరుగుతుంది.భాషా ఉపాధ్యాయులకు, ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా తమ బోధన కు సంబంధం లేని సబ్జెక్టు చదవి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఉంది. అలాంటిప్పుడు ప్రత్యేకంగా టెట్ ఎన్ని సార్లు పెట్టిన ప్రయోజనం లేదనే భావన ఉపాధ్యాయుల్లో ఉంది. దీక్ష నిష్ఠ,లాంటి అనేక ఆన్లైన్ వృత్యంతర శిక్షణ ఇస్తూనే ఉన్నారు.తద్వారా సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నేర్చుకుంటున్నారు. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బోనగిరి దేవయ్య సందేల్లి మలహాల్రావు జిల్లా ఆర్థిక కార్యదర్శి నాగమల్ల రమేష్ సారంగాపూర్ మండల అధ్యక్షులు జిక్కిలేటి శ్రీనివాసరావు జగిత్యాల్అర్బన్ అధ్యక్షులు రామకృష్ణజగిత్యాల మండల అధ్యక్షులు రాజేశ్వర్ గారు తదితరులు పాల్గొన్నారు

ఏఐయుఈసీ సదస్సుకు కేయు ఉద్యోగ సంఘాల హాజరు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్జీవో అసోసియేషన్ కార్యవర్గం అధ్యక్షులు బూర నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కాన్ఫడరేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనంతపురం ఈనెల 11, 12 తేదీలలో జరిగిన జాతీయ సదస్సులో హాజరై వివిధ సమస్యలపై చర్చించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతం, ఉద్యోగులహక్కుల పరిరక్షణపై జాతీయ సదస్సు ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతం, భోదనేతర ఉద్యోగుల హక్కుల పరిరక్షణ అంశాలపై నిర్వహించిన జాతీయ సదస్సులో దేశంలోని పలురాష్ట్రాలకు చెందిన విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏఐయూఈసీకే ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి మాట్లాడుతూ భారత ఉన్నత విద్యావ్యవస్థలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, నిధుల కొరత, అధ్యాపకులుభోదనేతర ఉద్యోగుల ఖాళీలు, కాంట్రాక్టు విధానం, మౌళిక సదుపాయాల లోపంవంటి సమస్యలు వాటి అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు తగిననిధులు కేటాయించడం, ఖాళీపోస్టులను తక్షణమే భర్తీచేయడం, కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమాన్ని మెరుగుపరచడం, డిజిటల్ పరిశోధనా మౌళిక సదుపాయాలను బలోపేతం చేయడం, సంస్థాగత స్వయంప్రతిపత్తిని పెంపొందించడం అవసరమని సూచించారు. అలాగే భోదనేతర ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సముచిత వేతనాలు, పదోన్నతి అవకాశాలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఉన్నత విద్యాభివృద్ధికోసం సమగ్ర జాతీయ విధానాన్ని రూపొందించాలని, విశ్వవిద్యాలయాల పాలనలో ఉద్యోగుల భాగస్వామ్యాన్ని పెంచాలని, పరిశోధన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించాలని సదస్సు తీర్మానించింది. సదస్సుకు అధ్యక్షత వహించిన ఏఐయూఈసీకే హానరరీ సెక్రటరీ జనరల్ అజన్ ఘోష్, నిర్వాహక విశ్వవిద్యాలయ ప్రతినిధులు తిమ్మప్ప, యూనస్, ఎత్తిరాజుల సతీష్‌బాబు, తాటి దామోదర్, కృష్ణవేణి, గుమ్మయ్య, అంకుష్, మొగిలి, తిరుమల్ సింగ్, వలీపాషా, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

తంగళ్ళపల్లి లో బిజెపి టిఫిన్ బైఠక్ కార్యక్రమం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండల బిజెపి నాయకులు టిఫిన్ బైఠక్‌కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో టిపిన్ బైటక్ నిర్వహించి నాయకులు,కార్యకర్తలతో కలసి అల్పాహారం తిన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యకులు శీలం రాజు,మల్లారపు సంతోష్ రెడ్డి,వంగ అనిల్,జిల్లా మీడియా కన్వీనర్ కాసిగంటి రాజు రావు,జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజువార్డ్ మెంబర్ జిందం సంతోష్,చింతలఠాణ సర్పంచ్ గుర్రం అనసూర్య మహేందర్,బక్కశెట్టి రాజేందర్,బరిగేల రాజు,జంగం కిషన్,తిరుపతి రెడ్డి,కర్నె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్
అంతర్గాం, ప్రభాత వార్త :



రామగుండం నియోజకవర్గం లోని ప్రతి ఉపాధి కూలీలకు అండగా ఉంటామని స్థానిక రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్ అన్నారు. శుక్రవారం అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లంబాడీ తండా వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ ఉపాధి కూలీల సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వేతనాల చెల్లింపులు త్వరితగతిన పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.కూలీల సంక్షేమం, శ్రేయస్సు కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మీ అందరి కోసం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మీ సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ విమల,కాంగ్రెస్ నాయకులుపెండ్యాల మహేష్, ఉరిమెట్ల రాజలింగం,మడ్డి తిరుపతి గౌడ్,పూదరి సత్తయ్య గౌడ్,సింగం కిరణ్ గౌడ్,నక్క రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు..

కేయు భౌతికశాస్త్ర విభాగ నూతనఅధిపతిగా డాక్టర్ జి.పద్మజ

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగ నూతన అధిపతిగా డాక్టర్ జి.పద్మజను రెండేళ్ల కాలానికి నియమిస్తూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. ఆమె ప్రస్తుత విభాగాధిపతి డాక్టర్ మంజుల నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఆమె అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా సేవలందిస్తున్నారు. గతంలో భౌతికశాస్త్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. డాక్టర్ పద్మజ నియామకాన్ని విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పాటు పడుతుంది

ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావత్
సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ దేశం కోసం పనిచేస్తుందని ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావత్ అన్నారు. పట్టణంలో కే కన్వెన్షన లో టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై శుక్రవారం జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన బిఎల్ఎ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావత్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పిసిసి పరిశీలకులు ఫక్రుద్దీన్,పిసిసి పరిశీలకులు గోపిశెట్టి రాఘవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసిసి సెక్రటరీ సచిన్ మాట్లాడుతూ ఆనాడు దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసిన పార్టీ అన్నారు. మళ్ళీ నేడు మరో స్వతంత్ర ఉద్యమం కోసం పోరాటం చేయాలని అన్నారు. 12 సంవత్సరాల నుండి నరేంద్ర మోదీ దేశానికి చేసింది ఏమి లేదన్నారు.మోదీ అభివృద్ధి పక్కన పెట్టి అనునిత్యం రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ తో మోదీ పోల్చుకోవడం విడ్డూరం అన్నారు. నెహ్రూ దేశాన్ని అభివృద్ధి చేశారు అన్నారు.బీజేపీ మోదీ ప్రజల ఓట్లను తారుమారు చేస్తున్నార ని అన్నారు. మోదీ ఓట్ల చోరీ మానేసి దేశంలో అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. మీనాక్షి నటరాజన్ సీటు బీజేపీ వారు చోరీ చేశారు బీజేపీ మోదీ ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేస్తుందన్నారు. బెంగాల్ రాష్ట్రాల్లో ఓట్ల పెద్ద ఎత్తున తొలగించారనారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు .బి ఎల్ ఎ లు అప్రమంతగా ఉండాలని అన్నారు. ప్రతి బి ఎల్ ఏ ఇంటి ఇంటికి తిరగాలన్నారు. మళ్ళీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేలా కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి పుట్టినిల్లు అన్నారు.ప్రతి ఒక్కరూ ఒక సైనికుల వలె పని చేయాలన్నారు.

నేతన్నలకు ఇందిరమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చాం
...నేతన్నల చిహ్నంగా సర్కిల్ ఏర్పాటు చేశాం ...
రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

అందరూ కలసి కష్టపడి పని చెస్తే సిరిసిల్లలో ఎమ్మెల్యే గా గెలవడం తేలిక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆర్డర్లు అందించామ న్నారు. నేతన్నల చిహ్నంగా కలెక్టరేట్ చౌరస్తాలో సర్కిల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.బీజేపీ ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రశ్నించే గొంతులకు, ప్రతి పక్ష వారి ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుంది అన్నారు. బెంగాల్, తమిళనాడు, వంటి రాష్ట్రాల్లో బీజేపీ కి నచ్చని వారి ఓట్లు లక్షల్లో తొలగించిందన్నారు.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు లేకుండా చేస్తుంది ని ఆరోపించారు.బీజేపీ ఓటు చోరీ తో పాటు సీటు చోరీ చేస్తుంది అన్నారు. బిఎల్ఎ లకు ఉన్న శక్తి ఎవరికి లేదు అన్నారు. బెంగాల్ రాష్ట్రంలో బీజేపీ ఓట్లు తొలగించకుంటే ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేది కాదన్నారు. రానున్న రోజుల్లో సిరిసిల్ల జిల్లాలో ఉన్న రెండు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు .గత ప్రభుత్వం హయంలో సిరిసిల్ల జిల్లాలో ఎన్ని కేసులు పెట్టినా భయం లేకుండా పోరాటం చేశామన్నారు. కేటీఆర్ సిరిసిల్ల ప్రాంతాన్ని వెనక్కి నెట్టారన్నారు. నేతన్నలకు కేటీఆర్ ఏమి చెయ్యలేదు అన్నారు. వారు పెట్టిన బకాయిలను ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిందన్నారు. 25న్ లోపు నేతన్నలకు సబ్సిడీ ఈద్దమంటే ఎవరు అడ్డుకున్నారో తెలుసు అన్నారు.ఎస్పీడీసీఎల్ రెండు రోజుల్లో వచ్చిన వెంటనే దానిని అమలు చేశాం అన్నారు. నేతన్నల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రులు మన రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు వారి రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. ఏఐసిసి, పిసిసి ఇచ్చే పిలుపును పాటించాలన్నారు.సిరిసిల్ల లో కేటీఆర్ ను గద్దె దించాలి కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, గడ్డం నరసయ్య, ఆడపు చంద్రకళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య పరీక్షలు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రంలో ఈనెల 15నుండి జరగనున్న పీజీ మొదటి సంవత్సరం, రెండవ సెమిస్టర్ పరీక్షలను ఈనెల 23కు వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. పరీక్షల సమయము పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మార్పులేదని వారు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

గొల్లపల్లిలో ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభం

చందుర్తి /ప్రభాతవార్త





ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాలు, బోధనపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల ప్రవేశాలు పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి అనుబంధ గ్రామం గొల్లపల్లిలో ప్రాథమిక పాఠశాల రెండు ఏండ్ల కింద మూతపడగా, బడిబాటలో భాగంగా విద్యార్థుల ప్రవేశాలు కల్పించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పాఠశాలను పునఃప్రారంభించారు. పాఠశాల ఆవరణలో అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం చిన్నారులకు యూనిఫాం లను పంపిణీ చేశారు. అలాగే కిష్టంపేటలో పూర్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు వచ్చిన ఆటల పరికరాలు, బొమ్మలను పరిశీలించారు. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య, ఈ ఏడాది ఎంత మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించారో ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, పుస్తకాలు, నోట్ బుక్ లు, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రులు ఆలోచించి తమకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలను చేర్పించాలని పిలుపు నిచ్చారు. సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతోపాటు ఆటలు ఉంటాయని వెల్లడించారు. పిల్లలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని.. చదువుతోపాటు ఆటలు ఆడాలని సూచించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో సర్పంచులు బోజ్జ మల్లేశం, మోకనపల్లి దేవరాజ్ మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ భూపతి, ఎంపీడీఓ రాధ మండల విద్యాధికారి వినయ్ కుమార్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శంకరమ్మ పంచాయతీ కార్యదర్శి పర్శరాములు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు



చందుర్తి /ప్రభాతవార్త:

చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో ప్రతిభ సాధించారు. ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 98 శాతం ద్వితీయ సంవత్సర ఉత్తీర్ణత శాతం 99శాతం ద్వితీయ సాధించారు. ప్రథమ సంవత్సర విద్యార్థిని శ్రీరామ్ శ్రీహిత ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో468 స్టేట్ ర్యాంక్ మార్కులు ఎంపీసీ సెకండ్ ఇయర్ లో నాగం శ్రీహర్షిక 962 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.విజయలక్ష్మి తెలిపారు. కళాశాల అధ్యాపక బృందము విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా చదివి కళాశాలకి, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం జరిగిందన్నారు. కళాశాలలో డిజిటల్ విద్యా బోధన విద్యార్థులకి ముఖ గుర్తింపు హాజరు, ఉచిత పుస్తకాలు, యోగ మెడిటేషన్ టెలిమానస్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరుగుతుందని, మండల కేంద్రంలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు చందుర్తి జూనియర్ కళాశాలలోనే ప్రవేశం పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వైద్య చికిత్స కోసం రెండు లక్షల 50 వేలు మంజూరు

చందుర్తి/ ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రానికి చెందిన కొంతం అవంతిక వైద్య చికిత్స కోసం రెండు లక్షల 50 వేల ఎల్ వో సి ని శుక్రవారం అందజేసినట్లు చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్ తెలిపారు, అవంతిక కీళ్ల వాతంతో బాధపడుతుండగా వైద్య చికిత్సకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా ఈ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసినట్లు గొట్టే ప్రభాకర్ తెలిపారు, అవంతిక వైద్య చికిత్సకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అవంతిక కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంఆర్పీకి మించి అమ్మితే కఠిన చర్యలు

ఇంచార్జ్ ఏవో దుర్గరాజు

ఎరువుల దుకాణాలు తనిఖీలు



ప్రభాత వార్త కోనరావుపేట రైతులకు ఎరువులు, పురుగుల మందులను ఎంఆర్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంచార్జ్ ఏవో దుర్గారాజ్ హెచ్చరించారుశుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంతో ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణాలకు సంబంధించిన లైసెన్సులు, రికార్డులు, స్టాక్ వివరాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని దుకాణదారులకు సూచించారు. నకిలీ విత్తనాల విక్రయాలకు పాల్పడితే డీలర్‌షిప్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారుప్రతి దుకాణంలో విత్తనాలు, ఎరువుల ధరలు మరియు స్టాక్ వివరాలను స్పష్టంగా ప్రదర్శించే బోర్డులు ఏర్పాటు చేయాలని, లైసెన్సులను సకాలంలో రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, లైసెన్స్ పొందిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాల రకం, బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని తెలిపారు. అనుమతి లేని విత్తనాల విక్రయాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాజీ మంత్రి రాజేశం గౌడ్‌ను పలువురు ప్రముఖులు పరామర్శ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ సీనియర్ మంత్రి,తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్‌ను శుక్రవారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రాజేశం గౌడ్‌ను నెల్లూరు గీతిక రామచంద్రం పీఠాధిపతి రామచంద్ర సిద్ధాంతి,చిత్తూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల నర్సింహా రావు చౌదరి,రవికుమార్ చౌదరిలు కలిశారు.ఈ సందర్భంగా వారు మాజీ మంత్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన శస్త్రచికిత్స అనంతరం వేగంగా కోలుకుంటున్న తీరుపై హర్షం వ్యక్తం చేస్తూ,త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాబాహుళ్యంలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ భేటీలో భాగంగా ప్రముఖులు రాజేశం గౌడ్‌తో ప్రస్తుత సమకాలీన,సామాజిక, ఆధ్యాత్మిక అంశాలపై సుదీర్ఘంగా ముచ్చటించారు.తనను పరామర్శించేందుకు విచ్చేసిన పీఠాధిపతి రామచంద్ర సిద్ధాంతికి, ప్రముఖ వ్యాపారవేత్త ఏఎన్ఆర్ చౌదరికి, రవికుమార్ చౌదరికి మాజీ మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పెద్దల ఆశీస్సులు,ఆత్మీయుల శుభాకాంక్షలు తనకు ఎంతో మనోబలాన్ని,ధైర్యాన్ని ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు.

మోచి బజార్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిలో అగ్నిప్రమాదం

- ఘటన స్థలాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని మోచి బజార్ ప్రాంతంలో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ కారణంగ ఇంటిలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఫైర్ ఇంజన్‌తో ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెస్తున్నారు. ఈ ప్రమాదంలో ఇంటిలోని కొంత సామగ్రి దగ్ధమైనట్లు తెలిసింది.అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కమిషనర్ సత్య ప్రణవ్, అడువాల జ్యోతి లక్ష్మణ్, కూతురు శేఖర్, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, మరియు ఫైర్ సిబ్బంది ఉన్నారు

దుబాయిలో బుర్జీల్ ప్రతినిధులను కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రోడ్డు ప్రమాద బాధితులకు భారీ సహాయం ప్రకటించిన డా. షంషీర్ వయలిల్‌ను హైదరాబాద్ కు ఆహ్వానించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇటీవల దుబాయిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురు కార్మికులు, గాయపడిన తొమ్మిది మందికి 10 లక్షల దిర్హంలు (రూ. 2.60 కోట్లు) మానవతా సహాయ ప్యాకేజీ ప్రకటించిన యూఏఈ కి చెందిన బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్, !!ప్రముఖ వ్యాపారవేత్త, బిలియనీర్ డా. షంషీర్ వయలిల్ కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. డా. షంషీర్ వయలిల్ అందుబాటులో లేనందున, !!ఆయన కంపెనీ ప్రతినిధులు ఎ. విజయ కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, ఎం. ఉన్ని కృష్ణన్, డా. పంకజ్ కుమార్ భట్ లను శుక్రవారం దుబాయిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెం!!టతెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్ కొట్టాల సత్యం గౌడ్, దుబాయి లోని తెలంగాణ సామాజిక కార్యకర్తలు జువ్వాడి శ్రీనివాస రావు, శామ్యూల్ దామెర, సలావుద్దీన్, ఎస్వి రెడ్డి.!! ద్యాగతి!!మహిపాల్ యాదవ్, సుతారి!!సత్యనారాయణ, కోరెపు!!మల్లేష్, ఎమ్మెల్యే పిఎ ముత్యం శంకర్ తదితరులున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం, డా. షంషీర్ వయలిల్ తో సహా ఖిబుర్జీల్‌ఖి ప్రతినిధులను హైదరాబాద్ కు ఆహ్వానించారు. సీఎం ఏ. రేవంత్ రెడ్డి సమక్షంలో మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేద్దామని ప్రతిపాదించారు. ప్రమాదంలో మృతిచెందిన ఏడుగురిలో, ముగ్గురు జగిత్యాల జిల్లాకు చెందిన వారున్నారు. ఒక్కొక్కరికి లక్ష దిర్హంలు (రూ. 26 లక్షలు) చొప్పున ఆర్థిక సహాయం అందనున్నది. గాయపడిన తొమ్మిది మందికి వైద్య చికిత్స, పునరావాసం, ప్రభావిత కుటుంబాల పిల్లల విద్య కోసం కూడా సహాయం చేస్తారు. అంతకు ముందు రోజు ఎమ్మెల్యే దుబాయి లోని !!భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించి కాన్సులేట్ అధికారులను కలుసుకున్నారు. మృతదేహాల తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని రాషేద్ ఆసుపత్రిలో పరామర్శించారు. కాగా ఎమ్మెల్యే పర్యటనను దుబాయి లోని సామాజిక కార్యకర్తలు గుండెల్లి నర్సింలు, సుతారి సత్యనారాయణ, హైదరాబాద్ నుంచి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి లు సమన్వయం చేశారు.

జిల్లా పశు వైద్య పశుసంవర్ధక నూతన అసిస్టెంట్ డైరెక్టర్‌కు సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా పశు వైద్య పశుసంవర్ధక అసిస్టెంట్ డైరెక్టర్ గా ఎస్ రామచంద్రుడు నూతనంగా అదన బాధ్యతలు చేపట్టారు గతంలో పనిచేసిన డాక్టర్ బి నరేష్ బదిలీపై వెళ్లారు ఇటీవల బదిలీలో భాగంగా మెట్ పల్లి పట్టణ పశు ప్రధాన వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ గా ఎస్ రామచంద్రుడు బాధ్యతలు చేపట్టగా అదనంగా జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా అదన బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టారు బాధ్యతలు చేపట్టినందుకు జిల్లా కార్యాలయంలో శుక్రవారం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ డాక్టర్ బొల్లం ప్రకాష్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కార్యాలయం సూపరిండెంట్ పోలుక అశోక్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ శ్రావణి జూనియర్ అసిస్టెంట్లు నాగరాజు నరేష్ కుమారస్వామి శ్రీనివాస్ రాజయ్య ఆఫీస్ సబార్డినేట్స్ అభినందనలు తెలిపారు